

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మహ్మద్ షఫీ అహ్మద్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

శుక్రవారం , 23 జూలై 2024 విజయవాడ సంపుటి: 01 - సంచిక : 50 పేజీలు : 08 వెల రూ.6.50

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

### సమస్యకు యుద్ధం
## పరిష్కారం కాదు

- ఉక్రెయిన్ పర్యటనలో ప్రధాని మోడీ వ్యాఖ్యలు



వార్సా-సూర్య వాస్తవం

ఏ సమస్యకూ యుద్ధం పరిష్కారం కాదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. దేశాల మధ్య తలెత్తుతున్న వివాదాలు, ఘర్షణలను పరిష్కరించాలంటే చర్చలు, సంప్రదింపులు, దౌత్య మార్గాలనే ఆశ్రయించాల్సిన అవసరం వుందని స్పష్టం చేశారు. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధం, పశ్చిమాసియాలో ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య సైనిక ఉద్రిక్తతలు ఇవన్నీ ప్రతి ఒక్కరికీ తీవ్రమైన ఆందోళన కలిగించే అంశాలుగా వున్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే ఏ సమస్యకైనా పరిష్కారమనేది కదన రంగంలో వుండదని అన్నారు. చర్చలు, దౌత్య మార్గాలకే మనం మద్దతివ్వాలని అన్నారు. పోలెండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో కలిసి చేసిన సంయుక్త ప్రకటనలో ఆయన ఈ విషయాన్ని స్పష్టం

- మిగతా 2లో..

### పెట్టుబడులు.. భద్రతకు ..
# సమ ప్రాధాన్యత

- విశాఖ, అనకాపల్లి పర్యటనలో సీఎం చంద్రబాబునాయుడు

- యాజమాన్య నిర్లక్ష్యంతోనే ప్రమాదం
- మృతుల కుటుంబాలకు రూ.కోటి
- తీవ్ర గాయాలైన వారికి రూ.50 లక్షలు చొప్పున పరిహారం
- ఒకే గొడుకు కిందకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు
- ప్రమాద బాధితులకు పరామర్శ

**అనకాపల్లి-సూర్య వాస్తవం:** పెట్టుబడులు, కార్మికుల భద్రత, ఉపాధికి తమ ప్రభుత్వం సమ ప్రాధాన్యత ఇస్తోందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. పరిశ్రమలు రాక ఎంత అవసరమో, వాటి భద్రత కూడా అంతే అవసరమని అన్నారు. ప్రమాదం జరిగిన రాంబిల్లి సెజ్‌లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీని గురువారం సాయంత్రం ఆయన సందర్శించి ప్రమాద కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లారస్ యూనిట్ -2లో చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడారు. కంపెనీ యాజమాన్యం సరైన నిర్ణయాలు తీసుకోకపోతే ఏమి జరుగుతుందో

- మిగతా 2లో..



### జమ్మూకాశ్మీర్ హక్కులు కాపాడాలంటే
## కాంగ్రెస్ గెలవాలి

- మల్లికార్జున ఖర్గే

**శ్రీనగర్-సూర్య వాస్తవం:** ఎన్నికల సంఘం ఇటీవల హర్యానా, జమ్మూ అండ్ కాశ్మీర్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. జమ్మూకాశ్మీర్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1 తేదీల్లో మూడు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. 2014లో ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. దాదాపు పదేళ్ల తర్వాత మళ్లీ 2024లో

- మిగతా 2లో..



### కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చేందుకు
## రాష్ట్ర హోదా లాక్కున్నారు

- రాహుల్ గాంధీ

**శ్రీనగర్-సూర్య వాస్తవం:** కేంద్రపాలిత ప్రాంతాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర హెూదాను లాక్కున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. 2019లో కేంద్రం తీసుకున్న చర్యను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ చరిత్రలోనే తొలిసారి ఇలా జరగడమని అన్నారు. సీనియర్ కాంగ్రెస్ నేతలతో, నేషనల్

- మిగతా 2లో..



### 'వక్ఫ్' సవరణలకు..
## వైసీపీ పూర్తి వ్యతిరేకం..!

- వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో ముస్లిం మైనారిటీలతో భేటీ

తాడేపల్లి ప్రతినిధి-సూర్యవాస్తవం

ముస్లిం మైనారిటీలకు తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మరో మారు స్పష్టం చేశారు. పార్లమెంట్ లో వక్ఫ్ బిల్లును వైసీపీ ఎంపీలు నిర్ద్వంద్వంగా ఖండించిన సంద ర్భంలో.. రాష్ట్రంలో ని వివిధ ప్రాంతాలకు చెందిన ముస్లిం సంఘాల ప్రతినిధులు వైయస్ జగన్ ను ఘనంగా గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ ముస్లిం సంఘాల నేతలతో ప్రత్యేకంగా సమావేశమై.. మైనార్టీ అంశాలపై తమ పార్టీ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. 'ముస్లిం మైనారిటీల సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా ప్రత్యేక దృష్టి పెడు తుందని, వారి సంక్షేమం, అభివృద్ధి విషయమై ఏమాత్రం రాజీపడబోదని వివ రించారు. తమ ప్రభుత్వ హయాంలో మైనారిటీల అభివృద్ధి కి నిరంతరం కృషి చేసిన అంశాన్ని ఆయన గుర్తుచేశారు. ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ప్రతి అంశంపై తమ పార్టీ తొలి నుంచి సానుకూలంగా నిల్చిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పకుండా మైనారిటీల వెంట నడుస్తుందని, వక్ఫ్ బిల్లుపై ముస్లిం సంఘాలు ప్రస్తావిస్తున్న అన్ని అంశాలను.. వైసీపీ పార్టీ ఎంపీలు పార్ల మెంటులో నిస్సం కోచంగా చర్చిస్తారని తెలిపారు. ఇంకా పార్లమెంటు సంయుక్త కమిటీ (జేపీసీ)లో సభ్యుడిగా ఉన్న తమ పార్టీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా ఈ విషయంలో చొరవ తీసుకుని, ముస్లిం సంఘాల అన్ని

- మిగతా 2లో..





## సమస్యకు యుద్ధం పరిష్కారం కాదు

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. కీవ్‌లో శుక్రవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో మోడీ భేటీ కానున్న నేపథ్యంలో ఈ సంయుక్త ప్రకటన వెలువడింది. చర్చలతోనే సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలంటూ ప్రధాని మోడీ చెప్పడం ఇది రెండవసారి. 2022లో ఎస్‌సిఓ సమావేశాల నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయినపుడు మొదటిసారిగా ఈ ప్రస్తావన చేశారు. ఇది యుద్ధ శకం కాదు అని వ్యాఖ్యానించారు. తాజాగా పోలెండ్ పర్యటనలోనూ మరోసారి ఈ వ్యాఖ్యలు చేశారు. ”ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి నెలకొనాలని భారత్ కాంక్షిస్తోంది. ఇది యుద్ధ శకం కాదు. మానవాళికి ముప్పుగా పరిణమించిన సవాళ్ళన్నింటిపై మనందరం కలిసి కట్టుగా పోరాడాల్సిన సమయమిది. అందువల్ల చర్చలు, దౌత్య మార్గాలనే భారత్ విశ్వసిస్తుంది.” అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. బుద్ధుడు నడయాడిన నేల భారత్ అని అన్నారు. సహానుభూతి అనేది భారతీయుల గుణాల్లో ఒకటి. ఏ దేశంలో ఎక్కడ సమస్య ఉత్పన్నమైనా సాయాన్ని అందించే మొదటి దేశంగా భారత్ వుంటుంది. బౌద్ధ సాంప్రదాయాలను భారత్ విశ్వసిస్తుంది. యుద్ధంలో కాదు, శాంతిలోనే నమ్మకముంది. ఈ ప్రాంతంలో శాంతి నెలకొనాలని భారత్ గట్టిగా ఆకాంక్షిస్తోంది. ఇది యుద్ధాలకు తగిన సమయం కాదనేది సుస్పష్టం. మనందరం కలిసి కట్టుగా సవాళ్ళపై పోరాడాలి. దౌత్య,ం చర్చలపై దృష్టి పెట్టాలి.” అని అన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆహ్వానం మేరకు మోడీ అక్కడ పర్యటిస్తున్నారు. ఉక్రెయిన్ ఘర్షణకు శాంతియుత పరిష్కారంపై తన ఆలోచనలను పంచుకుంటానని చెప్పారు. మాస్కోలో పర్యటించిన ఆరు వారాల తర్వాత కీవ్‌లో మోడీ పర్యటిస్తున్నారు. 2022 ఫిబ్రవరిలో యుద్ధం చెలరేగిన తర్వాత ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయ విద్యార్థులను స్వదేశానికి తరలించడంలో సాయపడినందుకు మోడీ పోలెండ్‌కు కృతజ్ఞతలు తెలియచేశారు. సంయుక్త ప్రకటనలో ఈ అంశాన్ని ప్రస్తావించారు. పోలెండ్‌తో వాణిజ్య, వ్యూహాత్మక సంబంధాలను పెంచుకుంటామని పేర్కొన్నారు. మన సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్టుల్లో పోలిష్ సంస్థల భాగస్వామ్యం వుండాలని కోరారు.

## జమ్మూకాశ్మీర్ హక్కులు కాపాడాలంటే కాంగ్రెస్ గెలవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఆ రాష్ట్ర ఎన్నికలపై దృష్టిసారించింది. గురువారం లోక్‌సభ ప్రతిపక్షనాయకుడు, కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జమ్మూ కాశ్మీర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కార్యకర్తలనుద్దేశించి రాహుల్ మాట్లాడుతూ.. ‘మీరు కార్మికులు కాదు. మీరంతా ఓ కుటుంబం. రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే మేము జమ్మూకాశ్మీర్‌కి రావాలని నిర్ణయించుకున్నాము. ఎందుకంటే మాకు జమ్మూకాశ్మీర్ ప్రజల ప్రాతినిధ్యం, వారి రాష్ట్ర హెూదా చాలా ముఖ్యమైన విషయం అని దేశంలోని ప్రతి రాష్ట్ర ప్రజలకు ఓ సందేశాన్ని ఇవ్వాలనుకుంటున్నాము’ అన్నారు. ‘భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యానంతరం అనేక కేంద్రపాలిత ప్రాంతాలు రాష్ట్రాలుగా మారాయి. అయితే రాష్ట్ర హెూదాను తొలగించి కేంద్రపాలిత ప్రాంతంగా సృష్టించిన రాష్ట్రం జమ్మూకాశ్మీరే. ఇదే మనందరికీ పెద్ద ఉదాహరణ. ఇలాంటిది మునుపెన్నడూ జరగలేదు. జమ్మూకాశ్మీర్ ప్రజల ప్రాతినిధ్యం, హక్కుల్ని కాపాడుకోవడం ముఖ్యమన్న సందేశాన్ని ఈ దేశానికి ఇవ్వాలనుకుంటున్నాం’ అని రాహుల్ అన్నారు. మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. ‘జమ్మూకాశ్మీర్ ఎన్నికల్లో గెలిస్తే భారతదేశం మొత్తం మన ఆధీనంలోకి వస్తుంది. ఎన్నికలు ఎక్కడ, ఎప్పుడు ప్రారంభించాలో బిజెపినే ఎప్పుడూ నిర్ణయిస్తున్నది. బిజెపికి మరే ఇతర పార్టీ కూడా గట్టిపోటీ ఇవ్వనందున వారి కోపం, నిరాశ అంతా కాంగ్రెస్‌పైనే. దేశాన్ని కాపాడేందుకు, మీ సంస్కృతిని, హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్‌నే గెలిపించాలి’ అని అన్నారు. కాగా, ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీతో పొత్తు పెట్టుకునే అవకాశముందని సమాచారం. ఈ ఇరుపార్టీల నేతలు చర్చలు జరిపిన తర్వాత అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది.

## రాష్ట్రవ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో ఒకే రోజు గ్రామసభలు

- విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి-సూర్య వాస్తవం:** ‘ఎన్నికల ప్రచార సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలన అందిస్తామని మాటిచ్చాం. దాని ప్రకారమే పంచాయతీలు సుసంపన్నం కావాలనే సుదూర లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందడుగు వేస్తున్నామ’ని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలోని 13,326 గ్రామ పంచాయతీల్లో ఒకే రోజు గ్రామ సభలను నిర్వహించి, గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రజలంతా కలిసి తీర్మానాలు చేయనున్నారని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ.4,500 కోట్ల నిధులతో, 87 రకాల పనులను గ్రామాల్లో చేయనున్నామన్నారు. దీనిద్వారా మొత్తం 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించే బృహత్తర ప్రణాళిక అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన దేశంలో ఎన్నడూ లేనట్లుగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సిన పనులపై చర్చిచేందుకు మొత్తం 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్ గారు గురువారం మంగళగిరిలోని ఆయన ప్రైవేట్ క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “దేశంలోనే పంచాయతీ వ్యవస్థను మొదలు పెట్టిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి మూడు దశాబ్దాలు దాటిందని తెలిపారు.

## కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చేందుకు రాష్ట్ర హోదా లాక్కున్నారు

(మొదటిపేజీ తరువాయి)

కాన్ఫరెన్స్ నేతలు డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా, ఒమర్ అబ్దుల్లాలతో సమావేశాలు జరిపేందుకు బుధవారం ఇక్కడకు రాహుల్ వచ్చారు. జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల వేళ సీట్ల సద్దుబాటు ఒప్పందాలు ఖరారు చేసుకునేందుకు గానూ రెండు పార్టీలు ఈ సమావేశాలు జరుపుతున్నాయి. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో రాహుల్ మాట్లాడారు. జమ్మూ కాశ్మీర్ ప్రజల ప్రాతినిధ్యమనేది చాలా కీలకమని వ్యాఖ్యానించారు. ఇది మనకు, దేశానికి కూడా చాలా ముఖ్యమన్నారు. స్వాతంత్ర్యానంతరం భారతదేశ చరిత్రలో అనేక కేంద్రపాలిత ప్రాంతాలు రాష్ట్రాలుగా మారాయి. కానీ వున్న రాష్ట్ర హెూదాను లాక్కుని కొత్తగా కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చడమనేది ఇదొక్కటేనని గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ, రాహుల్ గాంధీకి జమ్మూ కాశ్మీర్‌తో రక్త బంధం వుందని ప్రస్తావించారు. దేశాన్ని, పౌరుల సంస్కృతిని, హక్కులను కాపాడాలంటే వారి ఓట్లు చాలా ముఖ్యమని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

**కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీకి నేషనల్ కాన్ఫరెన్స్-కాంగ్రెస్ అంగీకారం**

జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌లు సూత్రప్రాయంగా నిర్ణయించాయి. ఈ దిశగా నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి ఏర్పాటుపై ఇరు పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయని సంకేతాలు వస్తున్నాయి. ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఖరారు, భావసారూప్యత కలిగిన పార్టీలను కలుపుకుని వెళ్లడం వంటి అంశాలపైనా కసరత్తు సాగుతున్నది.

ఇక జమ్మూ కాశ్మీర్ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో జోష్ నెలకొంది. జమ్మూకాశ్మీర్ మాజీ మంత్రి, డెమొక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ (డీపీఏపీ) నేత తాజ్ మొహియుద్దీన్ ఇటీవల కాంగ్రెస్‌లో చేరారు. తాను గత 45 ఏండ్లుగా కాంగ్రెస్‌లో ఉన్నానని, కానీ కొన్ని కారణాల వల్ల బయటకు వెళ్లినా ఇప్పుడు తిరిగి పార్టీలోకి వస్తున్నానని ఆయన వెల్లడించారు. గులాం నబీ ఆజాద్‌తో తనకు ఎలాంటి శత్రుత్వం లేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీగా తాము విజయం సాధించలేమని కుండబద్దలు కొట్టారు. ఆజాద్ సాబ్‌ను కూడా తిరిగి సొంతగూటికి (కాంగ్రెస్) తీసుకొస్తానని తెలిపారు.

కాంగ్రెస్ జాతీయ పార్టీ అని పార్టీ తనను ఎంతగానో గౌరవించిందని తాజ్ మొహియుద్దీన్ పేర్కొన్నారు. కాగా, జమ్మూకాశ్మీర్‌లో సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న, హర్యానాలో అక్టోబర్ 1న అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని, రెండు రాష్ట్రాల్లో అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని ఈసీ వెల్లడించిన సంగతి తెలిసిందే. జమ్మూకాశ్మీర్‌లో మొదటి దశలో 24 సీట్లకు, రెండో దశలో 26 సీట్లకు, మూడో దశలో 40 సీట్లకు ఎన్నికలు జరుగుతాయి. ఇక్కడ చివరిసారిగా 2014 నవంబర్-డిసెంబర్‌లో ఐదు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.

## ‘వక్ఫ్’ సవరణలకు.. వైసీపీ పూర్తి వ్యతిరేకం..!

(మొదటిపేజీ తరువాయి)

అభ్యంతరాలను పార్లమెంటు దృష్టికి తీసుకెళ్తారని భరోసా ఇచ్చారు. ఈ అంశమై మరోవైపు ముస్లిం సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ.. వక్ఫ్ భూముల్లో దాదాపు 70 శాతానికి పైగా కబ్జాలో ఉన్నాయని, కొత్తగా ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో రూపొం దించిన నిబంధనల ద్వారా తమ (వక్ఫ్) భూములు తమకు దక్కకుండా చేసే కుట్రలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. కొత్త వక్ఫ్ బిల్లును మొత్తం వ్యవస్థను నిర్వీర్యం చేసేలా ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వక్ఫ్ ఉనికికే విఘాతం తెనున్న సవరణల బిల్లును వైయస్సార్‌సీపీ ఎంపీలు వ్యతి రేకించడంపై హర్షం వ్యక్తం చేశారు. బిల్లును వైయస్సార్‌సీపీ వ్యతిరేకించడం వల్లనే, కేంద్రం దాన్ని జేపీసీకి పంపిందని.. ఈ అంశాన్ని యావత్ ముస్లిం సమాజం గమ నించిందని పేరొన్నారు. కాగా, వక్ఫ్ భూముల పరిరక్షణకు వైయస్ జగన్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని కర్నూలు మాజీ ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ ఈ సందర్భంగా వెల్లడించారు. వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడంతో పాటు, ఆ భూముల వివరాలన్నీ ఆన్‌లైన్ నమోదు చేయడం ఒక గొప్ప పరిణామంగా పేరొన్నారు. ముస్లింలకు జగన్‌గారు చేసిన మేలు, దేశ చరిత్రలో ఏ ఒక్కరూ ఇప్పటి వరకు చేయలేదని హాఫీజ్ ఖాన్ స్పష్టం చేశారు. ముస్లిం అడ్వొకేట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మతీన్.. సవరణల బిల్లు ద్వారా వక్ఫ్ వ్యవస్థకు జరగ నున్న నష్టాన్ని సోదా హరణంగా వివరించారు. వక్ఫ్ భూములు అన్యా క్రాంతం కాకుండా నిలువ రించాల్సిన కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో చేసే సవరణలు ఆక్రమణ దారులకు వత్తాసు పలు కుతున్నా యన్నారు. వక్ఫ్ చట్టంలో ఏ మాత్రం మార్పులు జరిపినా ముస్లిం సమాజం హర్షించదని, వక్ఫ్ ఉనికికి భంగం జరిగితే దేశ వ్యాప్తంగా ముస్లిం సంఘాలు ఏకతాటిపై వచ్చి బలమైన ఉద్య మాన్ని నిర్మిస్తాయని పేరొన్నారు. వక్ఫ్ చట్టంలో చేపట్టనున్న సవరణలు పూర్తిగా ఉపసంహరణ జరిగే వరకు ముస్లిం సమాజం విశ్రమించదని ముస్లిం ఐక్యవేదిక బాధ్యులు పులిజఫర్ అలీ, సయ్యద్ ఖలీల్ పేర్కొన్నారు. ఇంకా ఈ సందర్భంగా ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ ప్రతినిధులు ఎండీ. హాబీబుర్రహిమాన్, డైరెక్టర్ ఫిరోజ్ అహ్మద్, సయ్యద్ పర్వేజ్ తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆలిండియా మిల్లీ కౌన్సిల్ ఏపీ విభాగం అధ్యక్షులు మౌలానా అబ్దుల్ ఖదీర్ ఖాస్మీ, మాట్లాడుతూ.. జాతీయ మిల్లీ కౌన్సిల్ దేశ వ్యాప్తంగా ముస్లిం ఎంపీలను ఢీల్లీలో సమావేశ పర్చి వక్ఫ్ సవరణ చట్టానికి పార్లమెంట్ లో వ్యతి రేకించేందుకు సమయత్త పర్చిందని వివరించారు. వక్ఫ్ పై దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మించేం దుకు జాతీయ మిల్లీ కౌన్సిల్ ముస్లిం జమాతులను సంఘా లను సమన్వయ పర్చి.., ఏకతాటిపై తెచ్చేందుకు చొరవ చూపుతుంద న్నారు. రానున్న రోజుల్లో వక్ఫ్ సవరణల నిలుపుదలకు ఉమ్మడి ఉద్యమ నిర్మాణం కోసం కార్యచరణకు పూను కోవాలని ముస్లిం సంఘాలు అభిప్రాయ పడ్డాయి. ఈ సందర్భంగా రాష్టంలోని వివిధ ప్రాంతాల నుంచి హాజరైన ముస్లిం సంఘల నేతలు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఘనంగా సత్కరించి .. పార్లమెంట్ లో వైసీపీ మద్దతుపై హర్షం వ్యక్తం చేశారు.





## పెట్టుబడులు, భద్రతకు.. సమ ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి)

ఎసెన్షియా ప్రమాదం ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. యాజమాన్య నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందన్నారు. 17 మంది మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారికి రూ.50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షలు చొప్పున పరిహారాన్ని కంపెనీ అందిస్తుందని తెలిపారు. వేపర్ క్లౌడ్ ఎక్స్‌ప్లోరిజన్ ఇన్ ఫ్లనబుల్ నిర్వహణ సరిగా ఉంటే ఈ ప్రమాదం జరిగేదికాదన్నారు. గత ఐదేళ్లలో విశాఖపట్నం జిల్లాలో 119 ప్రమాదాలు జరిగాయని వివరించారు. తాజా ప్రమాదంపై ఉన్నత స్థాయి కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. యాజమాన్యాలు బాధ్యతగా లేకుండా ఇష్ట ప్రకారం చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. ప్రమాదం జరిగిన తరువాత యాజమాన్యం సరిగా స్పందించలేదన్నారు. రెడ్ కేటగిరీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను పరిశీలించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను ఒక గొడుగు కిందకు తీసుకురావడం ద్వారా భద్రతపై టీమ్‌లుగా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తాయన్నారు. యజమానులకు ఇబ్బంది లేకుండా చూస్తూనే, అదే సమయంలో లాభాల కోసం భద్రతను పట్టించుకోకపోతే వదిలిపెట్టేది లేదన్నారు. ఎల్‌జి పాలిమర్స్ ప్రమాద నివేదికను గత ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. రెగ్యులేటరీ అథారిటీ చర్యలు తీసుకోకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. పరవాడ ఫార్మా, అచ్యుతాపురం సెజ్‌లో పరిశ్రమల్లో భద్రత బాగుండేలా సేఫ్టీ ఆడిట్ కమిటీలు నియమిస్తామన్నారు. పరిశ్రమల భద్రతను పరిశీలించే ప్రభుత్వ శాఖలోని ఖాళీలను భర్తీచేస్తామని చెప్పారు. ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తామన్నారు. సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, వాసంశెట్టి సుభాష్, కొండపల్లి శ్రీనివాసరావు, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్, ఎమ్మెల్యేలు సుందరపు విజయ కుమార్, పంచకర్ల రమేష్‌బాబు, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ లాలం భవాని పాల్గన్నారు.

**క్షతగాత్రులకు పరామర్శ**

విశాఖ కెజిహెచ్, మెడికవర్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని చంద్రబాబు పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంత ఖర్చయినా భరించి అందరికీ సూపర్ స్పెషాలిటీ వైద్యం అందిస్తామని భరోసానిచ్చారు. ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. ఇప్పుడు బాధితులకు ఇస్తున్న పరిహారం తాత్కాలికమైనదని, ఇలాంటి ప్రమాదాలు శాశ్వతంగా జరగకుండా ఏం చేయాలో తమ ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను చంద్రబాబునాయుడు పరామర్శించారు. చిన్న పిల్లల వార్డులోని ఒక్కో బెడ్ వద్దకూ వెళ్లి ప్రతి చిన్నారితో ఆప్యాయంగా మాట్లాడారు.

## ఎండాకాలమా.. వానా కాలమా..

### - ఆయాసంతో అవస్థ పడుతున్న ముసలి వాళ్లు



**దువ్వూరు, సూర్య వాస్తవం :** మండల వ్యాప్తంగా గత 15 రోజుల నుంచి ఉదయం 9 నుంచి సాయం త్రం ఐదు గంటల వరకు ఎండలు విపరీతంగా ఉండంతో వేసవి కాలంలా తలపిస్తోంది. వర్షాకాలంలో ఇలాంటి ఎండలు , ఎమిటో అంటూ ప్ర జలు చర్చించుకుంటున్నారు. మం డల వ్యాప్తంగా పలు ప్రధాన రహదారుల వెంబడే నిత్యం రద్దీగా ఉండే చోట ఎండవేడికి తట్టుకోలేక ఇంటి వద్దకే పరిమితం కావడంతో ప్రజలు ఎవరు బజార్లలో కనిపించడం లేదు .అసలే అడపాదడపా వర్షాలు పడే మాసంలో ఈ విధంగా ఎండల కాయడం ఎడారిలా తలపిస్తోంది. ప్రతిరోజు ఉదయం 9 గంటల లోపల బజారుకు వచ్చి నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసుకుని ఇంటి వద్దకు పరుగులు తీయాల్సిన పరిస్థితి వచ్చిందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాబోవు రోజులలో వర్షాలు పడకపోతే ఈ ఎండల వేడికి వృద్ధులు, పిల్లలు పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని అంటున్నారు. ఆయాసకు ముసలి వాళ్ల ప్రజలు ఉక్కపోత తో ఇబ్బందులు గురవుతున్నారు. వాన దేవుడా కరుణించి వర్షం కురిపించవయ్యా దేవుడా అంటూ ప్రజలు వేడుకుంటున్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం

### - మున్సిపల్ ఆఫీస్ నుండి శివాలయం సర్కిల్ వరకు ర్యాలీ




**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** చెయ్యి చెయ్యి కలుపుదాం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిద్దాం అనే నినాదంతో ప్రొద్దుటూరు మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో గురువారం స్థానిక మున్సిపల్ ఆఫీస్ నుండి శివాలయం సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు వేల సంఖ్యలో ఈ ర్యాలీలో పాల్గొని ప్లాస్టిక్ వాడకు- ప్రాణాలు తీయకు అనే నినాదంతో హోరెత్తించారు. ప్లాస్టిక్ వాడడం ఆపేద్దాం - భూమాతను కాపాడుదాం అనే నినాదంతో వేలాదిమంది విద్యార్థులు, పొదుపు సంఘ మహిళలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ర్యాలీలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరు మనందరి బాధ్యత అని, కావున ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను నిషేధించి బట్ట సంచులను వాడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా పట్టణ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా పిఓపి వినాయక విగ్రహాలను వాడొద్దని కేవలం మట్టితో మాత్రమే చేసిన వినాయక విగ్రహాలను వాడాలని సూచించారు.

## తల్లిపేరు మీద ఒక మొక్క నాటండి

### - ఎంపీడీవో శివప్రసాద్, ఏపీఓ వసంత కుమార్

**దువ్వూరు, సూర్య వాస్తవం :** ప్రతి ఒక్కరూ తల్లిపేరు మీద ఒక మొక్కనాటాలని మండల అభివృద్ధి అధికారి శివప్రసాద్ ఉపాధి హామీ ఎపిఓ డాక్టర్ వసంత్ కుమార్‌లు పేర్కొన్నారు. గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన దువ్వూరులోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శివప్రసాద్ ఏపీవో వసంత్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లి పేరు మీద ఒక మొక్క నాటండి"ఏక్ పేడ్ మాకేనం" అనే కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి ప్రవేశ పెట్టారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన తల్లిపేరు మీద ఒక మొక్కను నాటి వాతావరణాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఏక్ పేడ్ మాకేనాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ అలీ ఖాన్, దువ్వూరు సర్పంచ్ దండు చెన్నరాయుడు, పంచాయితీ సెక్రటరీ గోసుల వీరారెడ్డి, ఉపాధి ఆమె ఈసీ ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంటు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అచ్చన్న నాయుడును కలిసిన రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు

**మైదుకూరు, సూర్య వాస్తవం:** విజయవాడ తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు రాష్ట్ర మాజీ అధ్యక్షులు, అగ్రికల్చర్ మంత్రి అచ్చెన్నాయుడు మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు మైదుకూరు ధనపాల జగన్ జిల్లాలో రైతుల పరిస్థితుల గురించి ఆయనతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, గడ్డంవారిపల్లి నాయకులు భూమి రెడ్డి రమణ 24వ వార్డ్ ఇంచార్జ్ కుసెట్టి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



# గ్రామసభలను విజయవంతం చేయాలి..!

### - జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి

**కడప బ్యూరో సూర్యవాస్తవం**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభిం చనున్న గ్రామసభలను జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అధికారులను ఆదేశిం చారు. కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నుండి.. ఈ నెల 23న రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామ పంచాయతీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభిం చనున్న గ్రామసభల సంసిద్ధతపై జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్ని మండలాల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన జరిగే గ్రామసభలలో ఆయా మండల ప్రత్యేక అధికారులు గ్రామ సదస్సులో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్య పద్దతిలో గ్రామసభలు నిర్వహించి.. గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతోంద న్నారు. గ్రామ సభలకు అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులను, సామాజిక బాధ్యత వహించే ప్రతిఒక్కరినీ కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. రాష్ట్రాభివృద్ధికి పట్టుకొమ్మలు.. గ్రామాలే అని నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం..గ్రామసభల ద్వారా గ్రామాల్లో అవసరాలను గుర్తించడం, అందుకు తగ్గ అభివృద్ధి పనుల నిర్వహణ కోసం ప్రణాళికలు రూపొందిం చుకుని గ్రామస్థుల సమక్షంలో ఆమోదించడం జరు గుతుందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే అభివృద్ధి పనుల గుర్తింపు ప్రణాళికా ప్రక్రియను రూపొందించుకునేందుకు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలను



నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఆందుకు ఆయా మండలాల ఈవో పిఆర్డిలు, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, పంచాయతీ సెక్రెటరీలు సంబంధిత పనులపై సమీక్షించుకుని వాటి నిర్వహణకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామసభలు పూర్తయిన వెంటనే.. ప్రభుత్వం రూపొందించిన ఈఎంఎంఎస్ యాప్ ద్వారా ఫోటోలు, వీడియోలు, సంబందిత మినిట్స్ నోట్ డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలని అధికా రులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామంలో మౌలిక సదుపాయాలను కల్పించుకునే ఉద్దేశ్యంతో గ్రామంలో ప్రతీ కుటుంబానికి 100 రోజుల ఉపాధి హామీ పనిని కల్పించడంపై గ్రామ సభలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో కనీస సదుపాయాల్లో భాగంగా ప్రతి ఇంటింటికి తాగునీటి సరఫరాలో ఎక్కడ అంత రాయం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. టాయిలెట్స్, పవర్, ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ సదుపాయాలు, డ్రైనేజీ కాల్వలు, సీసీ రోడ్లు, సాలీడ్ వెస్ట్ మేనేజ్మెంట్ నిర్వ హణతో పాటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసుపత్రి సదుపాయాలను కల్పించేలా చూడాల్సి ఉందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాల్వలు, ఆశువుల షెడ్లు, మినీ గోకులాల నిర్మాణాలు చేపట్టడం కోసం ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగుతుంద న్నారు. జీవనా ధారం అయిన నీటిని భవిష్య తరాలకు కూడా అందేలా.. పొదుపు చేసుకోవాలని, అక్టోబర్ 2 నుండి ప్రారంభం కానున్న నూతన గృహ నిర్మాణాల్లో.. ప్రతి ఇంటికి ఖచ్చి తంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం అదేశించింద న్నారు. అంతేకాకుండా.. ఆయా గ్రామసభలలో, సీజన్ వ్యాధులు, వ్యాక్సినేషన్, పశువులకు వైద్య చికిత్సలు, పశుసంపద సంరక్షణ పట్ల ప్రజ లకు అవగాహన పెంచే కార్యక్రమాలతో ప్రతి గ్రామంలో ప్రజాస్వామ్య పద్దతిలో గ్రామసభలు నిర్వహించి.. గ్రామాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వ యంతో గ్రామ ప్రజలే సమిష్టిగా.. ముందుకు బా సాగాలన్నారు. అంతేకాకుండా గ్రామనభ ముగిసిన అనంతరం.. "తల్లి పేరుతో మొక్క" అన్న నినాదంతో మొక్కను నాటి.. వాటిని సంరక్షించే బాధ్యతను గ్రామ స్తులకు అప్పజెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడి జోయల్ విజయ్ కుమార్, డిపిఓ ప్రభాకర్ రెడ్డి, జెడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అయిషాన్ బాషా, ఏఈ ఏడు కొండలు, పశు సంవర్ధక శాఖ జేడీ డా.శారదమ్మ, మండల కేంద్రాల నుండి తహశీలర్లు, ఆ ఎంపీడీవోలు, టెక్నీకల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డ్వామా, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### డాక్టర్ మౌమితను హత్య చేసిన

# మానవ మృగాలను కఠినంగా శిక్షించాలి

### - ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్

**మైదుకూరు, సూర్య వాస్తవం:** మైదుకూరులోని వనిపెంట రోడ్లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ ఇంటర్, డిగ్రీ కళా శాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఒకేషనల్ కోర్సు విద్యార్థులతో వి.వాంట్ జస్టిస్ అంటూ డాక్టర్ మౌమిత పై లైంగిక దాడి చేసి అతి క్రూరంగా హత్య చేసిన మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని కళాశాలలో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయురాలు భవాని, అనిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు రక్షణ లేదు అని సరైన చట్టాలు లేవు,అర్ధరాత్రి పూట మహిళా ఒంటరిగా తిరిగితే అప్పుడే స్వేచ్ఛ అని మహాత్మా గాంధీ అన్నారు. పట్టపగలే మహిళలు తిరగాలంటే భయపడుతున్నారు. యాసిడ్ దాడులతో ర్యాగింగ్ లతో మహిళలపై హత్యలు చేస్తూ తప్పు చేసిన వాన్ని శిక్షించే సరైన చట్టాలు లేక దొంగలు స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. ఆగస్టు9 2024న, భారతదేశంలోని పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతాలోని ఆర్‌జికర్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్ మౌమితా దేబ్‌నాథ్ అత్యాచారం హత్య చేయబడింది. క్యాంపస్‌లో ఆమె మృతదేహం లభ్యమైంది. ఈ సంఘటన భారతదేశంలో మహిళలు మరియు వైద్యుల భద్రత గురించి చర్చను విస్తృతం చేసింది. గణనీయ మైన ఆగ్రహానికి, దేశవ్యాప్తంగా నిరసనలకు సమగ్ర దర్యాప్తు కోసం డిమాండ్‌లకు దారితీసింది.

ఇప్ప టికి 14 రోజులవుతున్న పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఈ చట్టపరమైన చర్యలు తీసుకోకుండా మానవ మృగాలకు శిక్ష విధించకుండా ఉండడం ఎంతో దారు ణమని తెలిపారు. అంతేగాక విద్యార్థుల తో మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఆత్మ స్థైర్యంతో బతకాలని ఇటువంటి సంఘటనలు ఏమి జరిగినా తమకు తానుగా ప్రొటెక్షన్ ఏర్పరుచు కోవాలని కరాటే యోగ ఆసనాల ద్వారా శరీరాన్ని దృఢపరుచుకోవాలని స్త్రీలు ఇంటి సమస్య నుండి బయటి సమాజంలో ఎన్నో




సమస్యలతో ఇబ్బంది. పడుతు న్నారని ఎదురయ్యే ప్రతి సమస్య ధైర్యంతో ఎదుర్కో వాలని విద్యా, ఉద్యోగ రీత్యా బయట సమాజంలో తిరుగు తున్నప్పుడు ఏదైనా ఆటంకం ఏర్పడిన మన వద్ద ఉన్న ఫోన్లో ద్వారా అటు పోలీసులకు దిశ యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని మీరు ఉన్న లొకేషన్ ద్వారా సమా చారాన్ని మీ బంధువులకు అందించాలని ఆపద ఎదురైనప్పుడు స్త్రీల వద్ద ఉన్న ప్రతి వస్తువు ఒక ఆయుధం కావాలని తమ ధైర్యమే తమ బలమని తెలిపారు. ఆడదంటే బొమ్మ కాదు అమ్మ అని మరు వకురా అమ్మ లేని ఈ జగతి ఉంటుందా మనకు సమాధి రాళ్లు కాకూడదు ఆడదనే మాటకు పునాది రాళ్లు కావాలి ఈ దేశ ప్రగతిలో అంటూ కళాశాలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు ఎవరు ఏ ర్యా గింగ్‌కు పాల్పడిన మీకు అందుబాటులో ఉన్న కళాశాల పోస్ట్ బాక్స్ లో లెటర్ ద్వారా కానీ టీచర్లకు ఉపాధ్యాయు లకు సమాచారం తెలియజేయాలని తక్షణమే వాటిపై చర్యలు తీసుకొని ఎవరికి ఇబ్బంది కలవకుండా అందుబాటులో ఉంటామని తెలపడం జరిగింది.

# 23న ఉపాధి గ్రామసభలు

### - ఎంపిడిఓ పి.దివాకర్

**నార్పల, సూర్య వాస్తవం:** ఈ నెల 23న మండలం లోని 17 గ్రామ పంచాయతీల లో గ్రామసభలు నిర్వహిస్తు న్నట్లు మండల ప్రజాపరిషత్ అధికారి పీ.దివాకర్ తెలిపారు. మండలంలో 23న శుక్రవారం ఉదయం 7:30కు గడ్డం నాగయ్య పల్లి గ్రామ పంచాయతీ లోని గంగమ్మ గుడి వద్ద గ్రామ సభలో ప్రారంభమ వుతాయన్నారు.అదేవిధంగా సాయంత్రం ఐదు గంటలకు రంగాపురం గ్రామపంచాయతీలో జరిగే గ్రామసభలు సమావేశాలు ముగుస్తాయన్నారు. ఆయా గ్రామ పంచా యతీలలోని రైతులు, ఉపాధి కూలీలు విరివిగా పాల్గొని ఈ గ్రామసభలను విజయవంతం చేయాలన్నారు. ఈసారి ప్రభుత్వము గ్రామీణ అభివృద్ధి శాఖ దాదాపు వ్యవసాయంతో ముడి పడినటువంటి 38 పనులను ఇందులో చేర్చడం జరిగిందన్నారు.దీనికి సంబంధించిన సమాచారం ఆయా గ్రామసభల్లోని రైతులు, రైతు కూలీలు, ప్రజలు సభ దృష్టికి తీసుకువచ్చే పనులను గుర్తించి సరైనటువంటి ప్రణాళిక వేసి వాటిని అమలు పరిచి గ్రామాలను అభివృద్ధి పథంలో నడపడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజల సద్విని యోగం చేసుకోవాలన్నారు.

నార్పల లో ఉదయం 9 గంటలకు గ్రామ సభప్రారంభమవు తుందన్నారు. ఈ గ్రామ సభలకు ఆయా గ్రామ పంచాయతీలలోని పంచాయతీ కార్యదర్శులతో పాటు వీటిని పరివేక్షించ డానికి ఒక ప్రత్యేక అధికారబృందం ఉంటుందన్నారు. ఎంపీడిఓ, ఈఓఆర్డి పి.వి.శైలాజారాణి, ఏపీఓ ఎర్రమ్మ, ఏపీఓ రమేష్ రామా రావు, ఈసీ సంగీత తదితరుల పర్యవేక్షణలో ఈ గ్రామసభలు జరుగుతా యన్నారు.



ప్రజలు ఈ అవకాశం సద్విని చేసు కోవాలని ఆయన తెలిపారు. ఈ గ్రామసభలో 2024- 25 సంవత్సరం లో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద చేయవలసిన పనులను గుర్తించుట జరుగుతుంది.ఉపాధి హామీ పథకములో కన్వర్జెన్సీ శాఖల గుర్తించవలసిన పనులు గుర్తించడం, శ్రమ శక్తి సంఘాలకు ఉపాధి హామీ పథకం మీద అవగా హన కల్పించడం జరుగుతుంది. కావున రైతులు, ఉపాధి హామీ కూలీలు, మహిళలు ఈ గ్రామ సభలో పాల్గొని దిగ్విజయం చేయాలని ఎంపీడీఓ తెలిపారు.

## వృద్ధాశ్రమంలో మెగాస్టార్ జన్మదిన వేడుకలు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పద్మవిభూషణ్, డాక్టర్ మెగాస్టార్, చిరంజీవి జన్మదిన వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం స్థానిక వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో వృద్దుల మధ్య కేక్ కటింగ్ నిర్వహించి వృద్ధులకు అందించారు. శ్రీ రవీంద్ర విద్యాసంస్థల అధినేత పల్లేటి ప్రభాకర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మాట్లా డుతూ ఈ వారోత్సవాలలో తాను రెండుసార్లు పాల్గొన్నానని, ఇటువంటి సేవలు చేస్తున్న మెగా అభిమానులను ప్రత్యేకంగా తన స్కూల్లో జరిగే కార్యక్రమంలో వాళ్లను సత్కరించుకుంటామని వివరించారు. అలాగే ప్రతి ఒక్క హీరో అభిమానులు ఇలాంటి సేవా కార్య క్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రవీంద్ర స్కూల్ పాఠశాల హెడ్మాస్టర్ మాట్లాడుతూ ఇంతటి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మెగాస్టార్ చిరంజీవి ఆయు ఆరోగ్య లతో ఉండాలని దేవుడుని ప్రార్థిస్థామ న్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర పాఠశాల ఉపాధ్యా యులు పవన్, పుష్పరాణి, మెగా అభిమానులు, రామా రావు, షరీఫ్ టైర్స్, జేబి, మధు చిరు రాయల్, చంద్ర ధర్, ఖాదర్ వల్లి, ఇమామ్, బాబు రావు, చెన్నా రవి, హై దర్ వల్లి, ఇమ్రాన్ ఖాన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్‌గా ముత్యాల రామ గోవింద్ రెడ్డి ఎంపిక

**- వైఎస్ జగన్‌కు రెడ్యం కృతజ్ఞతలు**



**మైదుకూరు, సూర్య వాస్తవం:** మైదుకూరు నియోజకవర్గం, బి.మఠం మండలం జడ్పీ టీసీ సభ్యులు ముత్యాల రామ గోవింద్ రెడ్డిని జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎంపిక ప్రకటన పట్ల వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బా రెడ్డి అభినందనలు తెలిపారు. రామ గోవింద్ రెడ్డిని జడ్పీటీసీ చైర్మన్ గా ఎంపిక చేయడం తెలిసి ఫోన్ ద్వారా రామ గోవింద్ రెడ్డిని రెడ్యం అభినందించారు. అనంతరం స్వగ్రామం దుంపల గట్టులో రెడ్యం మాట్లా డుతూ.. రామ గోవింద్ రెడ్డిని మాజీ ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఎంపిక చేయడం పట్ల రెడ్యం కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి కడప జిల్లా లో రామ గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పదంలో నడు స్తుందన్న ధీమాను రెడ్యం వ్యక్త పరిచారు.

## సిఐ పురుషోత్తం రాజును కలిసిన వైసీపీ నాయకురాలు భాగ్యమ్మ



**చెన్నూరు, సూర్యవాస్తవం :** కడప జిల్లా చెన్నూరు మండలంలోని బల సింగాయ పల్లెకుకు చెందిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గురువారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ పురు షోత్తం రాజును మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ, సీఐ పురుషోత్తం రాజు గతంలో చెన్నూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఉన్నప్పుడు శాంతిభద్రతాలు, అలాగే అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చాలా కట్టుతిట్టంగా ఆయన విధులు నిర్వహించడంతో పాటు చెన్నూరు మండల ప్రజలకు ఆయన సుపరిచితులుగా ఉండేవారని తెలిపారు. మళ్లీ ఆయన చెన్నూరు పోలీస్ స్టేషన్ కు సిఐ గా రావడం చాలా సంతోషకరమని, మండలంలో శాంతిభద్రతల తో పాటు ప్రజలందరూ కూడా సంతోషాలతో ఉంటారని వారు తెలియజేశారు, అనంతరం సిఐ పురుషోత్తం రాజు కు శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి ఆయనను ఆమె సన్మానించారు.

## బిజెపిలో చేరిన మల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి



**విజయవాడ, సూర్యవాస్తవం:** విజయవాడలోనీ బిజెపి పార్టీ ప్రధాన కార్యాలయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురుందేశ్వరి సమక్షంలో సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ మల్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి బిజెపిలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ... మంచి భవిష్యత్తు కొరకు బిజెపి చేరానని.. పార్టీని గ్రామీణ స్థాయి నుంచి అసెంబ్లీ స్థాయి వరకు బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# శ్రీ బాలశివ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**- ఆట, పాటలతో, నృత్యలతో అలరించిన విద్యార్థులు**
**- సీనియర్ జూనియర్ల మధ్య స్నేహ బంధాలు**




**మైదుకూరు, సూర్య వాస్తవం**

మైదుకూరులోని వనిపెంట రోడ్డులో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ కళాశాలలో ఫ్రెస్నేస్ డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి శ్రీ బాల శివ యోగేంద్ర విద్యా సంస్థల అధినేత శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ స్వామి ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగింది. స్వామీజీకి కళాశాల ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వైస్ ప్రిన్సిపాల్ భూమిరెడ్డి రవి కళ్యాణ్, లెక్చరర్ల బృందంతో బాల శివ యోగేంద్ర మహారాజ్ స్వామీజీకి దృశలువ పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి రెస్పాండ్ స్వామీజీ, ప్రిన్సిపల్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలకడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థుల మధ్య ఎటువంటి ర్యాగింగ్ లేకుండా అందరూ అన్న దమ్ములు అక్కచెల్లెళ్ల మాధురి కలిసిమెలిసి ఒక కుటుంబం గా ఉండాలని విద్యార్థి చదు వులతో పాటు సంస్కారవంత మైన బాధ్యత ఎంతో ముఖ్యమని అటు కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా భవిష్యత్తులో స్థిరపడాలని కళాశాల ప్రాంగనంలోకి నూతనంగా అడు గిడిన విద్యార్తులకు స్వాగతం పలుకుతూఇక నుండి మనం కలిసి మన విద్యా ప్రయానాన్ని కొన సాగించబో తున్నామని జీవితం అనేది ఒక అంతులేని ప్రయానం ఈ ప్రయానంలో ఎన్నో మైలు రాళ్ళు దాటుతాం ఇది మనకు ఒక మరచిపోలేని మైలురాయిగా నిలవాలని కాంక్షిద్దాం. సత్రృవర్తనతో తోటి విద్యార్థుల పట్ల స్నేహ భావంతో మెలుగు దాం. మన కళాశాల నిబంధనలను పాటిస్తూ, క్రమ శిక్షణతో, ఉన్నతమయిన విద్యా బుద్దులు నేర్చుకోని మనమందరం జీవితంలో ఉన్నత శిఖరాలధి రోహించాలని ఏ పరిస్థితుల్లోనూ విద్యార్థులు తల్లిదండ్రులకు భారం కాకూడదని తల్లిదండ్రుల ఆర్థిక సమ స్యలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు నడుచు కోవాలని విలు వలతో కూడిన ఉన్నతమైన విద్యతో ముందుకు వెళ్లాలని ఆశిస్తూ నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నానని తెలపడం జరిగింది. భోజనాలు ముగించ ుకుని కల్చరల్ ఆక్టివిటీలో నృత్యాలతో సెల్ఫీ ఫోటోలతో అలరించిన



విద్యార్థులు రెండు రోజుల నుంచి జరిగిన ఆటల పోటీలలో గెలు పొందిన విద్యార్థులకు ప్రైజులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వేణుగోపాల్ నాయక్, నవీన్, విజయ్ కుమార్, గంగులయ్య, శేఖర్, సురేంద్ర, మహబూబ్ బాషా, చంద్ర, ప్రసాద్ రెడ్డి, దస్తగిరి, విష్ణు, భవాని, కృష్ణవేణి, అనిత, పవన్, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురైన విద్యార్థిని పరామర్శించిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు..



**సూర్య వాస్తవం ప్రతినిధి వివిఎస్ అమీర్ బాబు**

కడప నగరం బెల్లం మండి వీధికి చెందిన ఇద్దరు విద్యార్థులు బుధవారం విద్యుత్ ఘాతానికి గురైన విషయం అందరికి తెలిసిందే! వారిలో ఒకరు అక్కడికక్కడే ప్రాణా లు కోల్పోవడం, మరో అబ్బాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చనిపోయిన విద్యార్థి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తు అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి తొందరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని .. వివిఎస్ అమీర్ బాబు అన్నారు. వీరికి ప్రభుత్వం తరపు నుంచి అన్ని విధాలుగా సహాయ, సహకారాలు ఉంటాయని చెప్పి వివిఎస్ అమీర్ బాబు మాట్లాడారు. ఇటు వంటి ప్రమాదాలు జరగ కుండా విద్యుత్ శాఖ ఒక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి నగరంలోని పలు ప్రాంతాలను పరిశీలించి వేలాడు తున్న వైర్లను చక్కదిద్దడం, తర్వాత ఎక్కడైతే ఈ మెయిన్ లైన్లు పోతున్నాయో అక్కడ విపరీతంగా చెట్లు పెరగడం జరిగిందన్నారు. ఆ చెట్ల కొమ్మలను కూడా తీసివేయాలని డిమాండ్ చెందారు. మరీ ముఖ్యంగా శాశ్వత పరిష్కా రంగా ఇకమీదట కొత్తగా విద్యుత్ కలెక్షన్లు పొందేవారికి అండర్ గ్రౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తే ఇటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేడానికి ఆస్కారం ఉంటుందని సలహా నిచ్చారు. కాబట్టి విద్యుత్ శాఖ వారు ఈ విషయమై ఆలోచించాలి. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ దీనిపై దృష్టి సారించాలని.. వివిఎస్ అమీర్ బాబు కోరారు. ఈ కార్య క్రమంలో కడప నగర మాజీ మైనార్టీ అధ్యక్షులు ఇమ్రాన్, ఐటిడిపి, డాక్టర్ వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై పిచ్చి కుక్క దాడి



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం :** మతిస్థిమితం లేని మహిళపై పిచ్చి కుక్క దాడి చేసి తీవ్రంగా గాయ పరిచింది. ఈ సంఘటన గురువారం సాయంత్రం కర్ణా టక రాష్ట్రంలోనే చింతామణి తాలూకా, రాయలపాడు ఆర్టీసీ బస్టాండులో జరిగింది. మదనపల్లి ఆస్పత్రి అవుట్ పోస్ట్ పోలీసుల కథనం మేరకు.. రాయలపాడు మం డలం సోమందేపల్లెకు చెందిన సత్యప్ప భార్య రత్నమ్మ (55) ఆరోగ్యం బాగాలేక మతిస్థిమితం కోల్పోయింది. ఇంటి నుండి రాయల్పాడుకు వచ్చేసిన ఆమె ఆసుపత్రి సమీపంలోని బస్టాండ్ వద్ద బండమీద కూర్చుని ఉండగా ఒ పిచ్చి కుక్క వచ్చి రత్నమ్మ పై ఉన్నట్లుండి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. స్థానికులు గమనించి కుక్కను తరిమేసి బాధితురాలని చికిత్స కోసం రాయలపాడు 108లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటూ ఉంది.



## నిత్యవసర సరుకుల తూకాలలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు

**- కొలతలు, తూనికల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ రవీంద్రా రెడ్డి**

**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం :** చౌక దుకాణాలకు సరఫరా చేసేటటువంటి నిత్యవసర సరుకుల తూకాలలో అవకతవకలు జరిగితే కఠిన చర్య లు తప్పవని కొలతలు, తూనికల శాఖ కడప అసి స్టెంట్ కంట్రోలర్ రవీంద్రా రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లి పౌరసరఫరాల గిడ్డంగిని ఆయన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకాలు వేసే పరికరాన్ని బస్తాలతో నింపి తూకాలు సరిగా ఉన్నాయా లేదా అని క్షుణ్ణంగా పరిశీలించారు. చౌక దుకాణం డీలర్‌ని గోదాముకు పిలిపించి గోదాము ఇన్చార్జి సమక్షంలో నిత్యవసర సరుకులను సరిగా తూకాలు వేసి ఇస్తున్నారా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఒక్క చౌక దుకాణానికి 100 శాతం తూకాలు వేసి నిత్యవసర సరుకులను సరఫరా చేయాలని గోదాము ఇంచార్జ్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో గోదాము ఇంచార్జ మల్లికార్జున బాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పేరు మీద ఒక మొక్క...



**పత్తికొండ టౌన్ (సూర్య వాస్తవం):** పత్తికొండ ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం క్రింద జాతీయ, రాష్ట్ర స్థాయిలో చేపట్టిన " ప్లాంట్ ఫర్ మదర్" ఏక్ ఫెడ్ మాం కె నామ్" కార్యక్రమానికి పత్తికొండ శాసనసభ్యులు కే ఈ శ్యాం కుమార్ హాజరై మొక్కలను నాటారు. మొక్క లను నాటడం ప్రతి ఒక్కరు సామాజిక భాద్యతగా తీసు కోవాలని, నేడు సంభవిస్తున్న ప్రకృతి వైపరిత్యాల నుండి కాపాడుకోవడం కోసం, ప్రకృతి సమతుల్యతను రంక్షించడం కోసం, పర్యావరణాన్ని పరిరక్షించి మన భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటడం, సంరక్షిం చడం మన భాద్యత అని తెలిపారు. ఈ కార్యక్రమానికి జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ వీరేశప్ప, పి.ఇ.టి రాజేష్, క్లస్టర్ ఏ.పి.డి. పక్కీరప్ప, ఏ.పి.ఓ. వెంకటేశ్వర్లు, ఇ.సి. మహమ్మద్ జిలాని, ప్లాంటేషన్ సూపర్ వైజర్ రత్నం, సి.టి.ఏ. చిన్న యంకప్ప, టి.ఏ. లు గోపాల్ నాయక్, మహేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల కృష్ణ, ఉపాధి కూలీ లు, మేటీలు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులు తక్షణం స్పందించాలి

- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమంలో 37 ఫిర్యాదులు




**చిత్తూరు, సూర్యా వారసత్వం, ఆగస్టు 22 :** "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో అందే ప్రజా సమ స్యలపై తక్షణం స్పందించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సంబంధిత అధికారులను ఆదేశం చారు. గురువారం చిత్తూరు నగరపాలక కార్యాల యంలో "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి ఫోన్ ద్వారా సమస్యలు స్వీకరించారు. ఎమ్మెల్యేతో పాటు మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా.జె.అరుణ పాల్గొన్నారు. ప్రజల నుంచి అందిన సమస్యలను విని నమోదు చేసుకు న్నారు. పలు సమస్యలపై అక్కడికక్కడే అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి సమస్యను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో



విచారించి పరిష్కరించేం దుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమం లో ప్రధానంగా ట్రాన్స్ కో, రెవిన్యూ, పోలీస్ విభాగాలకు సంబంధించి ఫిర్యా దులు పెండింగ్లో ఉన్నాయని వీటిని పరి ష్కరించాలన్నారు. చిత్తూరు నగరపాలక సంస్థకు సంబంధించి నీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నా యని, వీటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామ న్నారు."చిత్తూరును మార్చాలి.. అందంగా తీర్చిదిద్దా లనే" లక్ష్యంతో పని చేస్తున్నామని ఈ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈనెల 8న జరిగిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్య క్రమంలో అందిన 34 ఫిర్యాదుల్లో 19 పరిష్కరించగా.. 15 పురో గతిలో ఉన్నాయన్నారు. నగరపాలక సంస్థకు సంబంధించి 21 ఫిర్యాదు లందగా 15 పరిష్కరించామని, 6 పనులకు సంబంధించి అంచనాలు రూపొందించి నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ రామ కృష్ణుడు, నగరపాలక సంస్థ, చిత్తూరు రూరల్, అర్బన్, గుడిపాల మండలాల అధికారులు పాల్గొన్నారు. గురువారం నిర్వహించిన "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో మొత్తం ఫిర్యాదులు 37 అందాయి. ఇందులో నగర పాలక సంస్థ -21, రెవిన్యూ -5, పోలీస్ -4, ట్రాన్స్ కో -4, ఏపీఐఐసీ -2, ఐసీడీఎస్ -1 ఫిర్యాదులు అందినట్లు కమిషనర్ డా. జె అరుణ తెలిపారు. ఫిర్యా దులను సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించి నివేదిక సమర్పించాలన్నారు.

# సమర్ధవంతమైన పాలనకు నిలువుటద్దం చంద్రబాబు

- విజన్ 2047 లక్ష్యంగా.., ముందుకు సాగుతున్న సిఎం
- పెట్టుబడులను ఆకర్షించి, ఏపీ ప్రగతికి బాటలు వేస్తున్న కూటమి ప్రభుత్వం..
- రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో చిత్తూరు పార్లమెంటు రూపు రేఖలు మారుస్తాం
- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరు, సూర్య వాస్తవం, ఆగస్టు 22 :** సమర్ధవంత మైన పాలనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడే.. నిలువుటద్దమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి,.. ప్రజా సంక్షేమం రెండు కండ్లుగా భావించి.. పెట్టుబడులను ఆకర్షించడం ద్వారానే ఏపీ ప్రగతి సాధ్య మని సంకల్పించి.., విజన్ -2047 ఏకైక ఎజెండాతో ముందుకు సాగుతున్న వైనం.., బాబు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్తో కలిసి ఏపీ పురోభివృద్ధి కోసం ముందుకు సాగుతున్న తాజా పరిణామాల పై ప్రసాద రావు గురువారం స్పందించారు. ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా రాష్ట్ర రాజధాని అమరావతిని తీర్చిదిద్దడమే ఏకైక లక్ష్యంతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని చెప్పారు. అదే సమయంలో ప్రజా సంక్షేమానికి తొలి ప్రాధాన్యతనిస్తూ.., ముందు చూపుతో వ్యవహరి స్తున్నారని తెలియజేశారు. మొన్నటికి మొన్న ఏపీ సీఎం చంద్రబాబు, పెట్టుబడులను తీసుకు రావడం లో సఫలీకృతులయ్యా రని ఆయన వివరించారు. చిత్తూరు పార్లమెంటు అభివృద్ధి విషయానికొస్తే.. ఎన్నికల సందర్భంగా తాను గుర్తించిన సమస్యలన్నింటిని ఇటు రాష్ట్ర ప్రభుత్వం, అటు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించా మన్నారు. మరి ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, చిత్తూరు పార్ల మెంట్ అభివృద్ధి విష యంలో ఎక్కడా రాజీపడకుండా ముందు కెళ్లమని ఎప్పటికప్పుడు ఉత్సాహ పరుస్తున్నట్లు తెలియ జేశారు. ఈ నేపథ్యంలోనే చిత్తూరు పార్ల మెంటులో నెలకొన్న మామిడి రైతుల సమస్యలు, వాటి పరిష్కారానికి ముంద డుగు వేయడంతో పాటు, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ.., రైళ్ల రాక పోకలకు సంబంధించి.. ఆయా శాఖల కేంద్ర మంత్రులకు వినతి పత్రాలను సమర్పించినట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా చిత్తూరు పార్లమెంటు నియో జకవర్గంలో నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపు మాపడం కోసం ఎం ఎస్ ఎం ఈ లను నెలకొల్పే దిశగా తాను ప్రయత్నాలు చేసినట్లు ప్రసాద రావు పేర్కొన్నారు. ఇవన్నీ కూడా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తనకు అందించిన ప్రోత్సాహంతోనే సాధ్య మయ్యాయన్నారు. బాబు అందిస్తున్న సహాయ సహకా రాలతో చిత్తూరు పార్లమెంటు రూపురేఖలు మారుస్తానని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ధీమా వ్యక్తం చేశారు.

# నేడు రైల్వే కోడూరుకి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాక



**రైల్వే కోడూరు, సూర్య వాస్తవం:** జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుక్రవారం అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు మండలంలోని మైసూరా వారి పల్లి గ్రామానికి వస్తున్నట్లు స్థానిక శాసన సభ్యులు అరవ శ్రీధర్, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డిలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ముందుగా 21న ఈ కార్యక్రమం ఉండేదని అనంతరం 23 తేదీ శుక్రవారం పవన్ కళ్యాణ్ వస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రెండు రోజుల నుంచి మైసూరా వారి పల్లి లో సభా ప్రాంగణాన్ని, చేస్తున్న ఏర్పాట్లను స్థానిక కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యా సాగర్ నాయుడు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కట్టుదిట్టంగా ఏర్పాటు చేస్తున్నామని, అసాంఘిక కార్యక్రమాలుకు పాల్పడితే పూర్తిస్థాయిలో కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

# వైద్యురాలిపై హత్యాచార ఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ




**మైదుకూరు, సూర్య వాస్తవం:** కోలకతాలో వైద్యురాలి పైన జరిగిన హత్యాచార ఘటనకు నిరసనగా మైదుకూరు అంబేద్కర్ కూడలి నుంచి కృష్ణ దేవరాయుల కూడలి వరకు కొవ్వొత్తుల ర్యాలీ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే నిందుతులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు రక్షణ విషయంలో కొత్త చట్టాలను తీసుకుని రావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణం లోని వైద్యులు, రాజశేఖర్ రెడ్డి, బీజేపీ ఎస్సీ మోర్చ కన్వీనర్ ఉదయ్, ఐదు మండలాల అధ్యక్షులు, విద్యార్థి సంఘాలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పోలీస్ వాహనం ఢీకొని నేతన్న పరిస్థితి విషమం



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** పోలీస్ వాహనం ఢీకొని చేనేత కార్మికుడి తీవ్రంగా గాయపడ్డాడు. మదనపల్లె మండలంలో గురువారం సాయంత్రం జరిగిన ఘటనపై తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపిన వివరాలు.. కురబలకోట మండలం, వనమ రెడ్డి గారి పల్లి పంచాయతీ, పెద్దపల్లి కు చెందిన చేనేత కార్మికుడు సి.రాఘవరెడ్డి (60) సొంత పనిమీద ద్విచక్ర వాహనంలో మదనపల్లి మండలంలోని సిపిఎం రైల్వే స్టేషన్ వద్ద ఉన్న పాతూరుకు వెళ్ళాడు. పని ముగించుకుని తిరిగి ఇంటికి వచ్చేందుకు రైల్వే గేటు వద్దకు రాగానే పోలీస్ కారు వేగంగా వచ్చి చేనేత కార్మికుడిని ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తీవ్రంగా గాయపడిన బాధితున్ని 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, మెరుగైన వైద్యం అందించారు. నేతన్న ఆరోగ్యం మరింత విక్షమించ డంతో డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు అతన్ని తిరుపతి రుయాకు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# నూతన ఎస్ఐగా ఏ.చిరంజీవి బాధ్యతలు స్వీకరణ



**తవణంపల్లి, సూర్యవాస్తవం, ఆగస్టు 22:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజక వర్గం తవణంపల్లి మండల నూతన ఎస్ఐగా ఏ చిరంజీవి గురువారం ఉదయం 9:30 గంటలకు పదవీ బాధ్య తలు స్వీకరించారు. మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ, పోలీస్ స్టేషన్కి వచ్చే భాదితులకు త్వరగా న్యాయం జరిగేలా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా విధులు నిర్వహిస్తానని, దళారులను నమ్మవద్దని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో బి.కొత్తకోట వాసికి తీవ్ర గాయాలు



**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** రోడ్డు ప్రమాదంలో బి.కొత్తకోట వాసికి తీవ్ర గాయాలైనట్లు ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు.. బి.కొత్తకోట పంచాయతీ వీధికి చెందిన జయప్రకాష్ రెడ్డి (48) సొంతపనిపై బుధవారం రాత్రి బైకులో మదన పల్లెకు వచ్చాడు. పని పూర్తయ్యాక బైకులో తిరిగి బి.కొత్తకోటకు వెళుతుండగా, మార్గ మద్యంలోని కురబలకోట మండలంలోని సర్కార్ తోపు వద్ద ఎదురు గా వస్తున్న వాహనానికి సైడ్ ఇవ్వబోయి బైకు అదుపు తప్పి పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు 108లో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా, డాక్టర్లు చికిత్స లు అందించి అతని పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. అయితే కుటుంబీకులు బాధితుని బెంగళూరుకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# చిత్తూరు క్రైమ్ స్టేషన్ ఇన్స్పెక్టర్గా ఉమా మహేశ్వరరావు



**చిత్తూరు, సూర్యా వాస్తవం న్యూస్ ఆగస్టు 22 :** చిత్తూరు క్రైమ్ స్టేషన్ ఇన్ స్పెక్టర్గా ఉమా మహేశ్వరరావు క్రైమ్ పోలీస్ స్టేషన్ నందు ఇవాళ పదవీ బాధ్య తలు స్వీకరించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సాధారణ ఇన్ స్పెక్టర్ల బదిలీలో భాగంగా అన్నమయ్య జిల్లా నందు ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తూ చిత్తూరు క్రైమ్ పోలీస్ స్టేషన్కు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీక రించిన తరువాత జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపీఎస్ ని మర్యా దపుర్వకంగా కలిసారు.

# దక్షిణామూర్తి ఆలయాన్ని నిర్మించి మహా కుంభాభిషేక నిర్వహణ

- లతా గణేష్ కుమార్




**చిత్తూరు, సూర్యవాస్తవం, ఆగస్టు 22 :** జిల్లా కేంద్రమైన చిత్తూరులో ప్రధమంగా దక్షిణ మూర్తి ఆలయం నిర్మించడం హర్షించదగ్గ విషయమని గురు కృప ట్రస్ట్ అధినేత లతా గణేష్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రమైన చిత్తూరులోని గిరింపేట వద్ద దక్షిణామూర్తి ఆలయాన్ని నిర్మించి మహా కుంభ అభిషేక మహో త్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు హోమ గుండాలు ఏర్పాటు చేసి భక్తులకు స్వామివారి దర్శనం తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్య క్రమా లు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకృప ట్రస్ట్ అధినేత గురుకుమార్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో దక్షిణామూర్తి ఆలయం నిర్మితమైంది. ఒక చిత్తూరులో మాత్రమేనని అన్నారు. నిర్మాణానికి 2005లో స్థాపన జరగగా 2009వ సంవత్సరం నుండి గురుహోర పూజలు నిర్వహిస్తూ వచ్చామని 2024 సంవత్సరం ఆగస్టు 22వ తారీఖున దక్షిణామూర్తి ఆలయం కుంబాభిషేకం నిషేధించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు గురుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు భక్తిశ్రద్ధలతో దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించడం ఆనందంగా ఉందని తెలిపారు.

# పివికేఎన్ డిగ్రీ కళాశాలలో ఉద్యోగమేళా

## - పాల్గొన్న చిత్తూరు ఎమ్మెల్యే



**చిత్తూరు, సూర్య వాస్తవం, ఆగస్టు 22:** విద్య నైపుణ్యం ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించుకోవచ్చని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు పివికేఎన్ డిగ్రీ కళాశాలలో ఉద్యోగమేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటి రంగానికి పునాది లాంటివాడని పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో తెలుగువారు ఉన్నత పదవుల్లో రాణిస్తున్నారని తెలిపారు ఏ నైపుణ్యం సంస్థలో అయినా తెలుగువారిదే కీలకమైన బాధ్యత అని తెలిపారు. ప్రస్తుతం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నైపుణ్యకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు పేర్కొన్నారు. విద్య 60 శాతం అయితే నైపుణ్యం 40 శాతం ఉంటే కోరిన ఉద్యోగం సంపాదించుకోవచ్చని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా తమిళనాడు కర్ణాటక సరి హద్దుల్లో ఉన్నందున చిత్తూరు జిల్లాకు మంచి రోజులు వస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చిత్తూర్ కి నేషనల్ హైవే బుల్లెట్ ట్రైన్ త్వరలో రాబోతుందని తెలిపారు. అలాగే మన్నవరం శ్రీ సిటీ తరహాలో చిత్తూర్ కి ఒక శ్రీ సిటీ అవసరమని ఈ మేరకు తాను ఎమ్మెల్యేగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విన్న వించినట్లు పేర్కొన్నారు. రానున్న రెండు సంవత్సరాల్లో చిత్తూరు పరిసర మండలాలకు చెందిన నిరుద్యోగులు 20వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు. ఈ ఉద్యోగం ఏళ్లకు గుడ్ హాండ్స్ కంపెనీ ఎంఆర్ఎఫ్ టైర్స్ కంపెనీ హెచ్ఆర్‌లు హాజరుగా పివికేన్ ప్రిన్సిపాల్ జీవనజ్యోతి వైస్ ప్రిన్సిపాల్ మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



---

### అత్యంత వైభవంగా శ్రీ గురుదక్షిణామూర్తి

# ఆలయ మహా కుంభాభిషేకం

## - అధిక సంఖ్యలో హాజరైన భక్తులు



**చిత్తూరు, సూర్యవాస్తవం, ఆగస్టు 22 :** చిత్తూరు నగరం గిరింపేట సిబి రోడ్డులోని శ్రీ గురుదక్షిణా మూర్తి ఆలయ మహా కుంభాభిషేకాన్ని గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవాల్లో భాగంగా గురుకృప ట్రస్ట్ నిర్వా హకులు, ఆలయ ధర్మకర్త గురుగణేష్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ఆలయంలో ప్రత్యేక కార్య క్రమాలు జరిగాయి. తొలుత బుధవారం ఆలయ ప్రాంగణంలో ఉన్న 200 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వినాయక స్వామి ఆలయ జీర్ణోదరణ కార్యక్రమాన్ని అత్యంత భక్తులతో నిర్వహించారు. అనంతరం 72 గంటల పాటు శాంతి హోమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకృప ట్రస్ట్ నిర్వాహకులు గురు గణేష్ మాట్లాడుతూ ... జిల్లాలో ఒక చిత్తూరు నగరంలోనే శ్రీ గురుదక్షిణా మూర్తికి ప్రత్యేక ఆలయం ఉందన్నారు. 2005 వ సంవత్సరంలో ఈ ఆలయాన్ని నిర్మించి ప్రారంభించినట్లు వెల్లడించారు. దక్షిణం దిక్కులో ముఖం ఉండేలా ఉన్న స్వామి వారిని దర్శించుకుంటే అన్ని పాపాలు పరిహారం కావడంతో పాటు కోరిన కోరికలు తీరుతాయని ఆయన వెల్లడించారు. అనంతరం అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నదానం చేశారు. ఇదిలా ఉండగా నగరంలోని పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు పార్టీలకతీతంగా మహా కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తరించారు. వీరికి ఆలయ నిర్వహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కాగా ఈ కార్యక్రమంలో శ్రీ కాలభైరవ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు వెంకటేష్ తో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

---

# కూటమి ప్రభుత్వంలో ఇంత దారుణమా ?

## - మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు, సూర్య వాస్తవం**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణంలో టోల్ గేట్ వద్ద ఉన్న లూథరన్ చర్చ్ నందు గత ఐదు రోజులు క్రిందట టీడీపీ గుండాల దాడిలో ధ్వంసమైనా, ఇండ్లు ,చర్చ్ ప్రహరీ గోడలు, ఇండ్లలో నివసిస్తున్న స్థానికులు, గాయపడిన బాధితులను పరామర్శించారు .అనంతరం మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దౌర్జన్యాలు పూర్తి స్థాయిలో ఎక్కువయ్యాయని,అందులో భాగంగానే రైల్వే కోడూరు 127 సంవత్సరాల చరిత్ర కలిగిన లూథరన్ చర్చి ఆస్తులను కబ్జా చేసేందుకు టిడిపికి చెందిన తిమోతి నాయుడు అతని అనుచరులు సుమారు 50 మంది అర్ధరాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో 4 జెసిబిలు,4 ట్రాక్టర్లతో వచ్చి దాడి చేసి అడ్డుకున్న వారిపై గాయపరిచి దౌర్జన్యానికి పాల్పడడం ఎంతవరకు సమంజసమని, గతంలో నేను నాలుగు పర్యాలుగా ఎమ్మెల్యేగా ఇదే నియోజకవర్గానికి ఉన్నప్పటికీ ఎక్కడే గాని ఇటువంటి దౌర్జన్యాలు దేవాలయాల ఆస్తులపై దాడి ఎన్నడూ చేసిన దాఖలాలు లేవని, ఇప్పుడు మూడు నెలలు దాటకమునుపే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి నాయకులు కొంతమంది స్వార్థపరులు దౌర్జన్యాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని ఆయన అన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే వారిపై కఠిన చర్యలు తీసుకుని తక్షణమే అరెస్టు చెయ్యాలని, లేనియెడల భారీ ఎత్తున ధర్నాకు దిగుతామని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుల అన్వర్ భాష, వార్డు మెంబర్ కరిముల్లా, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్,సర్పంచ్ శివయ్య, దార్ల చంద్రశేఖర్,హరికృష్ణ రెడ్డి,భరత్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు పాల్గొన్నారు.

---

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**లక్కిరెడ్డిపల్లి, సూర్యవాస్తవం**

అన్ని వర్గాల వారి సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం పనిచేస్తుంది రాష్ట్ర రవాణా, క్రీడా యోజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లి లోని అనంతపురం గొల్లపల్లె గ్రామంలో శుభకార్యానికి ఆయన హాజరయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ రోడ్లు తాగునీరు ఉపాధి హామీ పథకం వాటిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామని, ఈ సమస్యలను త్వరితగతినే పరిష్కరిస్తామని,తాగునీటి కోసం మంచినీటి పథకం బోర్లు వేశామని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పరిష్కరిస్తామన్నారు.ప్రతి పేదవాడికి ఉపాధి హామీ పథకం పనులు కల్పిస్తామని ఇచ్చిన హామీలలో వృద్ధులకు 4000 పెన్షన్ అందిం చామని ప్రతి పథకం ప్రజలకు అందేటట్లు చూస్తున్నామన్నారు.



మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తొందర్లో ఏర్పాటు చేస్తామని,ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు,పార్టీలకు అతీతంగా ఇంటి పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మిస్తామన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారన్నారు. అనంతరం ప్రజలు తమ సమస్యల గురించి వినతలు అందజేశారు. టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు టిడిపి సీనియర్ నాయకుడు పాపయ్య డాక్టర్ షఫినాయక్ ఆరిఫుల్లా చెల్లు శ్రీనివాసులు శివ రామాంజనేయులు కాంట్రాక్ట్ వెంకటరామరాజు రామచంద్ర చలపతి గంగయ్య కావలి ఆంజనేయులు ముక్తార్ తదితరులు పాల్గొన్నారు.

---

# లేఔట్లలో వేగంగా ఇంటి నిర్మాణాలు

## - కమిషనర్ డా. జె అరుణ



**చిత్తూరు, సూర్యా వాస్తవం, ఆగస్టు 22 :** నగరపాలక సంస్థ పరిధిలోని లేఔట్లలో వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కమిషనర్ డా. జె అరుణ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కమిషనర్ నగర పరిధిలోని అనుప్పల్లి లేఔట్ లో జరుగుతున్న ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఇందుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. "వందరోజుల హౌసింగ్ ప్రోగ్రాం"లో భాగంగా హౌసింగ్ అధికారులు, వార్డు అమినిటీ కార్యదర్శులు, మెప్మా సీవోలు, ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. లేఔట్లలో పునాదులు పూర్తై వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలను వేగంగా పూర్తి చేయించాలన్నారు. లబ్ధిదారులను కలిసి అవగాహన కల్పించాలని, ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయించేలా చూడాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలన్నారు. లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలని మెప్మా అధికారులను ఆదేశించారు. వార్డు వారీగా రుణాలు పొందడానికి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రుణాలు మంజూరు చేయడంతో పాటు, ఇళ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. వార్డు వారీగా నిర్మాణాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఎఈ శ్రీధర్, వార్డు అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఇంటింటికి నీటి కుళాయి సర్వే పూర్తి చేయండి

## - కమిషనర్ డా. జె అరుణ



**చిత్తూరు, సూర్యవాస్తవం, ఆగస్టు 22 :** ఇంటింటికి నీటి కుళాయి సర్వేను సత్వరం పూర్తి చేయాలని నగర కమిషనర్ డా. జె. అరుణ అధికారులను, వార్డు కార్యదర్శులను ఆదేశించారు. ఇంటింటికి నీటి కొళాయి సర్వే, పన్నుల వసూలు, వంద రోజుల్లో హౌసింగ్ ప్రోగ్రాం అంశాలపై సంబంధిత అధికారులు, వార్డు అడ్మిన్, అమినిటీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి కొళాయి ద్వారా నీటిని సరఫరా చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం నీటి కుళాయి సర్వే చేయిస్తుందని అన్ని వార్డుల్లో సర్వేను వేగంగా పూర్తి చేయాలన్నారు. వార్డుల వారీగా సమీక్షిస్తూ.. ప్రతి ఇంటిని సర్వే చేసి వివరాలను నమోదు చేయాలన్నారు. రికార్డులో ఉన్న కనెక్షన్లు, లేని కనెక్షన్లు, రికార్డుల్లో ఉన్న క్షేత్రస్థాయిలో కనెక్షన్ లేనివి వంటి వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. వార్డు స్థాయిలో మిగిలిన సర్వేను సత్వరం పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆస్తి, నీటి పన్నుల వసూళ్లపై వార్డువారిగా సమీక్షించారు. హౌసింగ్ ప్రోగ్రాంపై దృష్టి సారించాలని, వంద రోజుల్లో హౌసింగ్ ప్రోగ్రాంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంహెచ్వో డా.అనిల్ కుమార్ నాయక్, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, హౌసింగ్ ఏఈ శ్రీధర్, సూపర్వైజర్ అధికారులు, వార్డు అడ్మిన్, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నూతన కోదండరామస్వామి గుడి ఆలయ నిర్మాణం పనులు వేగవంతం





**తవణంపల్లి, సూర్య వాస్తవం, ఆగస్టు 22:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం తవణంపల్లి మండల కేంద్రం తవణంపల్లి కోదండరామ స్వామి దేవ స్థానం పురాతనం కావడంతో గర్భగుడిని తొలగించి నూతన గుడి పనులు ప్రారంభించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తలు తెలియజేశారు. తవణంపల్లి మండల ప్రజలు సహాయ సహకారాలు అందించి కోదండ రామ స్వామి గుడి నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించవల సినదిగా ఆలయ ధర్మకర్తలు గ్రామస్తులు యువజన సంఘ సభ్యులు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి మండల కేంద్రం ప్రజలు పాల్గొన్నారు.

# స్టార్లు కాదు.. కంటెంటే కింగ్

ఇండిపెండెన్స్ డే వీకెండ్లో మాస్ సినిమాలు మోతెక్కించేస్తాయిని అంతా అనుకున్నారు. ప్రేక్షకుల దృష్టి కూడా ప్రధానంగా మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్ మూవీస్ మీదే నిలిచింది. ఇవి రెండూ బాక్సాఫీస్‌ను ఊపేస్తాయని అనుకున్నారు. కానీ చిన్న సినిమా ఆయ్ ఊపిన ఊపుకి ఇవి కొట్టుకు పోయే పరిస్థితి నెలకొంది. ముందేమో ఇలాంటి క్రేజీ సినిమాల మధ్య ఆయ్ అనే చిన్న సినిమా పోటీకి వెళ్లడం అవసరమా అన్నప్రశ్న తలెత్తింది. పెద్ద సినిమాల మధ్య ఇది నలిగిపోతుందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కానీ తీరా చూస్తే నెగెటివ్ టాక్ తెచ్చుకున్న మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్ ఆరంభ మెరుపులతో సరిపెట్టాయి. వీకెండ్లోనే వీటికి ప్రేక్షకులు తగ్గిపోయారు. మరోవైపు ఆయ్ షో షోకూ ప్రేక్షకాదరణ పెంచుకుంటూ పోయింది. ముందు పరిమిత థియేటర్లలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయగా.. తర్వాత స్క్రీన్లు, షోలు పెరిగాయి. వీక్ డేస్‌లో కూడా మంచి ఆక్యుపెన్సీలతో నడుస్తోంది ఆయ్ మూవీ. ఆయ్ మాత్రమే కాదు.. ముందు వారంలో రిలీజైన కమిటీ కుర్రోళ్లు కూడా ఇంకా బాగా ఆడుతోంది. ఈ సినిమాకు మంచి టాక్ వచ్చింది. వసూళ్లు కూడా క్రమంగా పెరుగుతూ వెళ్లాయి. ఈ రెండు చిత్రాల్లోనూ స్టార్ హీరోలు లేరు. విడుదలకు ముందు వీటికి పెద్దగా బజ్ లేదు. కేవలం కంటెంట్‌తో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. పేరున్న నటీనటులు లేకున్నా..కొత్త, పెద్దగా పేరు లేని నటీనటులు, సాంకేతిక నిపుణులే ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆడియన్స్ కూడా స్టార్లున్నారా అని చూడకుండా కంటెంట్ చూసి ఈ సినిమాలను ప్రోత్సహించారు. టాక్ తెలుసుకుని ఈ సినిమాలు ఆడుతున్న థియేటర్లకు కదిలారు.



# రెడీగా వుండండి!

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పుష్ప-2 క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఇంతకు ముందు ఇదే కలయికలో రూపొందిన పుష్ప దిరైజ్‌కు సీక్వెల్.. పుష్పరాజ్‌గా మొదటిపార్ట్‌తో అల్లు అర్జున్ తన నటనతో, సుకుమార్ తన టేకింగ్‌తో ఎంతటి సన్సేషన్ సృష్టించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, యలమంచి రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ దశలో వున్న ఈ చిత్రం నుంచి ఇప్పటి వరకు వచ్చిన రెండు సాంగ్స్ చార్ట్‌బస్టర్స్‌గా నిలిచాయి. అంతేకాదు ఈ సినిమా నుంచి వదిలిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్‌కు కూడా అనూహ్య స్పందన వచ్చింది. మొదటగా ఈ చిత్రాన్ని ఆగస్టు 15న విడుదల చేద్దామనుకున్నారు. అయితే చిత్రీకరణ బ్యాలెన్స్, పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ పెండింగ్‌గా వుండటంతో డిసెంబర్ 6కు చిత్ర విడుదలను వాయిదా వేశారు. ఇక అప్పటి నుంచి ఈ చిత్రంపై పలు రూమర్స్ వస్తున్నాయి, అల్లు అర్జున్, సుకుమార్‌ల మధ్య గొడవలు, ఈ సినిమా మళ్లీ వాయిదా వేస్తారు. సమ్మర్‌కు రిలీజ్ చేశారు. ఇలా రకరకలా ఊహాగానలు ఈ చిత్రంపై వున్నాయి.

# బహు దూరంలో బచ్చన్ లక్ష్యం



బయట కంటే సోషల్ మీడియాలో ఎక్కువ నానుతూ హీరో రవితేజ కన్నా హరీష్ శంకరే ఎక్కువ హైలైట్ ఆయిన మిస్టర్ బచ్చన్ బాక్సాఫీస్ వద్ద ఎదురీదుతోంది. పలు మార్గాల్లో ఇది యావరేజ్ కన్నా మెరుగ్గా ఆడుతోందని దర్శకుడు చెప్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ అవి ప్రేక్షకులకు రీచ్ కావడం లేదు. మీమర్స్ తో మీటింగ్ సైతం వీడియోల రూపంలో కాలక్షేపానికి పనికొచ్చింది తప్పించి కలెక్షన్లు పెంచడానికి ఉపయోగపడలేదు. ఇంకోవైపు నిర్మాణ సంస్థ పరిస్థితి అర్థమైపోయి మౌనంగా ఉంది. ప్రత్యేకంగా సక్సెస్ మీట్లు, సెలబ్రేషన్లు ఏవీ చేయకుండా ప్రాక్టికల్ గా ఆలోచిస్తోంది. ట్రేడ్ టాక్ ప్రకారం మిస్టర్ బచ్చన్ ఇప్పటిదాకా రాబట్టింది కొంచెం అటుఇటుగా పదమూడు కోట్ల గ్రాసేనట. షేర్ గా చూసుకుంటే ఒక ఎనిమిది కోట్ల దాకా తేలుతుంది. బ్రేక్ ఈవెన్ చేరుకోవాలంటే ఇంకో ఇరవై కోట్లకు పైగానే షేర్ రాబట్టాలట. అధికారికంగా చెప్పలేదు కానీ ఇండస్ట్రీ వర్గాల్లో ఈ న్యూస్ అయితే ఉంది. ఎలా చూసుకున్నా ఇది సాధ్యమయ్యే పని కాదు. రెండో వారంలో పికప్ అవుతుందన్న సూచనలు తగ్గుతున్నాయి. పదమూడు నిముషాలు ట్రిమ్ చేసి వేగం పెంచినప్పటికీ అది జనాన్ని రప్పించేందుకు సరిపోవడం లేదు. ఇంకోవైపు ఆయ్, స్త్రీ 2 దూసుకుపోతున్నాయి. అటు రవితేజ చూస్తే సితార సంస్థ భాను భోగవరపు దర్శకత్వంలో నిర్మిస్తున్న సినిమాలో బిజీ అయిపోయాడు. 2025 సంక్రాంతి విడుదల కాబట్టి వేగంగా పనులు జరుగుతున్నాయి. మిస్టర్ బచ్చన్ కొచ్చిన స్పందన తెలిసింది కనక ఎక్కువ దాని గురించి ఆలోచించే ఉద్దేశంలో లేదని సన్నిహితుల మాట.





# కోచ్‌లపై అతిగా ఆధారపడొద్దు..

కోచ్‌లపై ఎక్కువగా ఆధారపడితే.. సొంతంగా పరిష్కారాలను కనుగొనలేమని టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. దానివల్ల మనల్ని మనం కొత్తగా ఆవిష్కరించుకోలేకపోతామన్నాడు. 'చాలా మంది ప్లేయర్లు.. కోచ్‌లు, మెంటార్లపై అతిగా ఆధారపడతారు. ఇది చాలా ప్రమాదకరమైన ధోరణి. వ్యక్తులపై ఎక్కువగా ఆధారపడటం వల్ల మనలో కొత్త ఆలోచనలు రావు. ఏ విషయాన్ని కూడా సొంతంగా పరిష్కరించుకోలేం. ఒక కోచ్ అనేక సవాళ్లకు పరిష్కారం చూపించొచ్చు. కానీ అది అందరికీ పని చేస్తుందని భావించొద్దు. అందుకే ఆధునిక కోచింగ్ తత్వశాస్త్రంతో నేను ఏకీభవించను. ఒక క్రికెటర్‌కు పని చేసిన టెక్నిక్‌నే మిగతా వారికి కూడా కాపీ పేస్ట్ చేసేందుకు కోచ్‌లు ప్రయత్నిస్తారు. కానీ ఓ ప్రత్యేకమైన వ్యక్తికి ఇది పని చేయకపోవచ్చు. అందుకే సొంతంగా ఆలోచించే తత్వాన్ని అలవర్చుకోవాలి' అని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు. క్రికెటర్‌గా నిరంతరం సవాళ్లను ఎదుర్కొనే వాళ్లు సొంతంగానే పరిష్కారం వెతుక్కుంటే బాగుంటుందన్నాడు. 'కోచ్‌లు సహాయం మాత్రమే చేస్తారు. కానీ కెరీర్ గురించి మనకు మార్గనిర్దేశనం చేయరు. కొత్త ఆలోచనలకు మనమే తెర తీయాలి. నా కోచ్ డబ్ల్యూవీ రామన్ చాలా స్వేచ్ఛ ఇచ్చాడు. కొత్త విషయాలను తెలుసుకునేందుకు బాగా సహకరించాడు. నేను ఏ మార్గంలో ప్రయాణించాలో చెప్పాడు. కానీ ఇదే మార్గంలో ప్రయాణించాలనే కండిషన్ పెట్టలేదు. కాబట్టి నా క్రికెట్ కెరీర్ తొలి రోజుల్లో రామన్ ఇచ్చిన మార్గదర్శకత్వమే నేను ఎవరిపై ఆధారపడకుండా చేసింది' అని ఈ తమిళనాడు స్పిన్నర్ వెల్లడించాడు. ఏ ఆటలోనైనా సెకండ్ ఒపీనియన్ తప్పు కాదని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. అయితే క్రికెట్‌లో మాత్రం సొంతంగా నేర్చుకుంటేనే పైకి ఎదుగుతామన్నాడు. 'ఆట గురించి సొంత అవగాహన లేకున్నా, నేర్చుకోవాలనే తపన లేకపోయినా మనం ప్రతిసారి ఎవరో ఒకరి మీద ఆధారపడాల్సి వస్తుంది.

# లంకలో అందుకే విఫలమయ్యాం



శ్రీలంక లాంటి బలహీన జట్టు చేతిలో వన్డే సిరీస్ ఓడిపోవడం టీమ్‌ఇండియాకు ఇటీవల తగిలిన పెద్ద షాక్. బలమైన బ్యాటింగ్ లైనప్ కలిగి ఉన్నప్పటికీ..లంక యువ స్పిన్నర్ల ధాటికి నిలవలేకపోయిన రోహిత్ సేన 0-2తో సిరీస్‌ను కోల్పోయింది. ఈ వైఫల్యానికి కారణమేంటో ఇటీవలే గౌతమ్ గంభీర్ బృందంలో సహాయ కోచ్‌గా చేరిన ర్యాన్ టెన్ డస్కాటె వివరించే ప్రయత్నం చేశాడు. "శ్రీలంకలో మా ప్రదర్శన సంతృప్తికరంగా సాగలేదు. భారత జట్టు ఆలోచనంతా పేస్ పిచ్‌లకు నెలవైన ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ లాంటి దేశాల్లో మెరుగ్గా రాణించడం మీదే ఉంది. స్పిన్‌ను ఆడడం అంటే అది మన బలమే కదా అనే భావనతో ఉన్నారు. కానీ ఈసారి వెనుకబడ్డారు. ఈ విషయంలో నేను జట్టుకు సాయం చేయడానికి ప్రయత్నిస్తా. స్పిన్‌ను ఆడడంలో ప్రపంచంలోనే ఉత్తమమైన బ్యాటర్లు భారత ఆటగాళ్లే అనే పేరును నిలబెట్టుకునేలా చూస్తా" అని ఈ నెదర్లాండ్స్ మాజీ ఆల్‌రౌండర్ తెలిపాడు.

# మను బాకర్ పోస్టు వైరల్

పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన మను బాకర్‌పై ఇప్పుడందరి దృష్టి ఉంది. రెండు రోజుల కిందట చెన్నై వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సంగతి తెలిసిందే. వివిధ అంశాలపై మాట్లాడుతూ క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవాలని సూచించింది. ఈ క్రమంలో ఆమె తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసిన పోస్టు వైరల్‌గా మారింది. స్కూల్‌డేస్‌లో సహచరులతో కలిసి షూటింగ్ ప్రాక్టీస్ చేస్తున్న రెండు రోజుల కిందట ఫొటోను అభిమానులతో పంచుకుంది. అభిమానులు తమ కామెంట్లతో స్పందించారు. "ఎలా మొదలైంది. ఇప్పుడెలా కొనసాగుతోంది. ఈ మధ్యలో చోటుచేసుకున్న ప్రతిక్షణం అద్భుతం" అని ఫొటోకి మను బాకర్ క్యాప్షన్ ఇచ్చింది. దీనికి నెటిజన్ల నుంచి విపరీతంగా కామెంట్లు వచ్చాయి. రాబోయే ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలవాలని ఆకాంక్షించారు. కష్టపడితే క్రీడల్లోనూ అద్భుతమైన భవిష్యత్తు ఉందని మరోసారి నిరూపించావంటూ ప్రశంసించారు. ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించడంతో మను బాకర్ బ్రాండ్ వాల్యూ కూడా భారీగా పెరిగిపోయింది. ఒక్కో ఎండార్స్‌మెంట్‌కు రూ. 25 లక్షల నుంచి రూ. 1.5 కోట్లకు పెరిగిపోయింది.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG,ON BEHALF OF IRS PUBLICATIONS.13-2-819-2 RAMBOW RESIDENCE,RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR ANANTAPUR,ANDHRA PRADESH-515001. GSTIN:37AAJF15233N1ZY.TEL:7672042522.VIJ
ADDRESS:SHEETAL APARTMENT,TF2 DR NO:39-2-15/IE VIJAYAWADA-10.CHIEF EDITOR MD. SHAFEE AHAMED, MOB NO:9948461699.-EDITOR-M.IRSHAD BAIG.CELL: 918500425222 (FOUNDER- N.ARIF ALI).



# కార్లకు తగ్గిన గిరాకీ..

కార్లకు ఆదరణ తగ్గింది. ఆశించిన స్థాయిలో అమ్ముడుపోవడం లేదు. దేశవ్యాప్తంగా డీలర్ల వద్ద మిగిలిపోయిన ప్యాసింజర్ వెహికిల్స్ (పీవీ) సంఖ్య 7 లక్షలకు చేరింది. వీటి విలువ రూ.73,000 కోట్లుగా ఉందని ఆటోమొబైల్ డీలర్ల సంఘ సమాఖ్య (ఫాడా) తాజాగా వెల్లడించింది. గత 70-75 రోజులుగా వాహనాలు డీలర్ల వద్ద అలాగే ఉంటున్న పరిస్థితి నెలకొన్నట్టు స్పష్టం చేసింది. డీలర్ల వద్ద పేరుకుపోతున్న వాహన నిల్వలు.. యావత్తు భారతీయ ఆటో రంగ పరిశ్రమనే సంక్షోభంలోకి నెట్టే ప్రమాదం ఉందని ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ప్యాసింజర్ వెహికిల్స్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ (పీవీ ఓఈఎం)ను డీలర్ల వైఫల్యంపై దృష్టి సారించాలని కోరారు. క్షేత్రస్థాయి పరిస్థితులను గమనించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. నిజానికి గత నెల జూలైలో దేశీయంగా పీవీ సేల్స్ నిరుడుతో పోల్చితే 10 శాతం పెరిగాయి. 3,20,129 యూనిట్లకు చేరాయని ఫాడానే చెప్తున్నది. అయినప్పటికీ కంపెనీల నుంచి డీలర్లకు వాహనాల సరఫరా పెరగడంతో గోడౌన్లలోనే ఉండిపోక తప్పడం లేదు. ఫలితంగా డీలర్లకు నష్టాలు మరింతగా పెరుగుతున్నాయి. మార్కెట్‌లో మందగించిన అమ్మకాలను మళ్లీ పరుగులు పెట్టించేందుకు ఆయా సంస్థలు తమ కార్లపై ఆఫర్లు ప్రకటించాలని ఫాడా సూచిస్తున్నది. ధరలను తగ్గించడం, వారంటీలను పెంచడం, ఫ్రీ సర్వీస్ గడువును పెంచి ఇతర ప్రోత్సాహకాలను కొనుగోలుదారులకు ఇవ్వడం కలిసొస్తుందని డీలర్లు అభిప్రాయపడుతున్నారు. రాబోయే పండుగ సీజన్ దృష్ట్యా డిస్కౌంట్లు మార్కెట్‌ను ఉత్సాహపర్చగలవని కూడా చెప్తున్నారు. ఇక ఈ క్లిష్ట పరిస్థితుల్లో డీలర్లపై ఒత్తిడిని తగ్గించేందుకు తయారీదారులు ప్రొడక్షన్ హాలిడే తీసుకోవడం కూడా మంచిదేనన్న సలహాలు డీలర్ల నుంచి వస్తున్నాయి. కరోనా సమయంలో ఎదురైన విపత్కర పరిస్థితులను ఉత్పత్తి విరామంతోనే అటు కంపెనీలు, ఇటు డీలర్లు అధిగమించారు. కార్ల తయారీ సంస్థలు మార్కెట్‌లో రిటైల్ అమ్మకాలకు తగ్గట్టుగా తమ ఉత్పత్తిని సవరించుకోవాల్సిన అవసరం ఉన్నది.

# మహీంద్రా స్కార్పియో- మహేంద్ర థార్..



భారత మార్కెట్లో ప్రస్తుతం ఎన్నో రకాల కార్లు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. వివిధ కంపెనీలకు చెందిన కార్లు ఒకదాన్ని మించి ఒకటి ఉన్నాయి. ఈ నేపథ్యంలోని కొన్ని కొన్ని కార్లు మార్కెట్లో ఒకదానితో ఒకటి పోటీ పడుతుంటాయి. అలా ప్రస్తుతం మార్కెట్లో రెండు కార్లు ఒకదానికి ఒకటి పోటీగా నిలుస్తున్నాయి. ఆ కార్లు ఏవో కాదు మహీంద్రా స్కార్పియో ఎన్ వర్సెస్ మహీంద్రా థార్ రాక్స్. మరి ఈ రెండు కార్లకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. మహీంద్రా స్కార్పియో ఎన్, మహీంద్రా థార్ రాక్స్ రెండూ పవర్ ఫుల్ ఎస్‌యూవీ సెగ్మెంట్ లోకే వస్తాయి. ఈ రెండింటి లోనూ అద్భుతమైన ఫీచర్లు ఉన్నాయి. రెండింటి బేసిక్ మోడల్ ధరలో మాత్రం తేడా ఉంటుంది. చాలా మంది బేసిక్ మోడల్ కొనేందుకే ఆసక్తి చూపిస్తుంటారు. అసలు ఈ రెండింటీ మధ్య తేడా ఏంటి అన్న విషయానికి వస్తే.. మహీంద్ర స్కార్పియో ఎన్ బేసిక్ మోడల్ అంటే జెడ్ 2 పెట్రోల్ ఇంజన్ ఎస్‌యూవీ. ఇందులో 5 సీటర్, 7 సీటర్ రెండూ ఉంటాయి. ఇందులో ఫీచర్లు కూడా చాలానే ఉన్నాయి. బేసిక్ మోడల్ కారణంగా ప్రీమియం మోడల్ ఫీచర్లు ఉండవు. తక్కువ బడ్జెట్ లో పవర్‌ఫుల్ ఎస్‌యూవీ కొనాలంటే ఇదే బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇక మహీంద్రా థార్ రాక్స్ విషయానికి వస్తే.. ఈ బేసిక్ మోడల్‌లో ఎంఎక్స్‌ఐ అనేది పెట్రోల్ ఇంజన్. ఇందులో 5 సీటర్ ఉంది. ఈ మోడల్ కూడా తక్కువ దరకే సొంతం చేసుకోవచ్చు. బేసిక్ మోడల్ కావడంతో హై ఎండ్ కార్లలో ఉండే ఫీచర్లు ఉండకపోవచ్చు. కానీ తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ ఆప్షన్ ఇది. పవర్‌ఫుల్ ఎస్‌యూవీ కోసం అణ్వేషిస్తుంటే బెస్ట్ ఆప్షన్ గా చెప్పవచ్చు. ఇక వీటి ధరల విషయానికొస్తే.. మహీంద్రా స్కార్పియో ఎన్ బేసిక్ వేరియంట్ జెడ్ 2 పెట్రోల్ ధర 14 లక్షల 35 వేల 199 రూపాయలుగా ఉంది. ఇది ప్రారంభ ధర మాత్రమే. ఇక మహీంద్రా థార్ రాక్స్ బేసిక్ మోడల్ ఎంఎక్స్‌ఐ పెట్రోల్ వెర్షన్ ధర 12 లక్షల 99 వేలుగా ఉంది.

# ఇకపై జొమాటోలో ఆ సేవలు కూడా..







ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ జొమాటో తన సేవలను విస్తరిస్తోంది. కేవలం ఫుడ్ డెలివరీకి మాత్రమే పరిమితం కాకుండా ఇతర సేవలను సైతం యూజర్లకు అందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే జొమాటో యూపీఐ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. జొమాటో నుంచి ఫుడ్ ఆర్డర్ చేసుకొని పేమెంట్ కోసం ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించుకునే పనిలేకుండా నేరుగా జొమాటోలోనే పేమెంట్ చేసేందుకు గాను ఈ సేవలను తీసుకొచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఇదిలా ఉంటే తాజాగా మరో కొత్త సర్వీస్‌ను జొమాటో పరిచయం చేసింది. జొమాటోలో ఇకపై టికెట్లు,

ఈవెంట్ టికెట్లు బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా పేటీఎంతో జొమాటో డీల్ చేసుకుంది. పేటీఎంకు చెందిన మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ఓ ప్రకటన విడుదల చేసింది. ఎంటర్‌టైన్‌మెంట్ సెగ్మెంట్‌లోనూ సత్తా చాటేందుకు జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. మూవీ, ఈవెంట్స్ టికెటింగ్ వ్యాపారాలను 244.2 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయనున్నట్లు జొమాటో ప్రకటించింది. మన కరెన్సీలో చెప్పాలంటే సుమారు రూ. 2వేల కోట్లకు పైమాటే. కాగా ప్రస్తుతం ఈ రంగంలో బుక్‌మై షో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే లు, లైవ్ ఈవెంట్ల కోసం భారతదేశ ఆన్?లైన్? టికెటింగ్ మార్కెట్?లో పోటీనిచ్చేందుకే జొమాటో ఈ నిర్ణయం తీసుకుంది. టికెట్లను విక్రయించే 'టికెట్ న్యూ' ప్లాట్?ఫామ్?తో పాటు లైవ్ ఈవెంట్లకు టికెట్లను నిర్వహించే 'ఇన్?సైడర్' ప్లాట్?ఫామ్?ని విక్రయించడం ద్వారా తన మార్కెట్ వాటాను పేటీఎం జొమాటోకు అప్పగించనుంది. ఈ కొనుగోలుతో వచ్చే రెండేళ్లలో నాన్ కోర్ వ్యాపారాల్లో ఆదాయం మూడు రెట్లు పెరుగుతుందని తమ షేర్?హోల్డర్స్?కి లెటర్?లో పేర్కొంది.

# ఇ-కామర్స్ వృద్ధితో ప్రమాదం



ఒకప్పుడు ఇ-కామర్స్ కంపెనీలకు ఇష్టానుసారంగా అనుమతులు మంజూరు చేసి వాటిని నెత్తిన పెట్టుకున్న బిజెపి ప్రభుత్వం.. ఇప్పుడు వాటి ప్రమాదం గురించి ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఇ-కామర్స్ సంస్థలు వేగంగా వృద్ధి చెందడంపై కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. ఈ రంగం పెరుగుదలపై గర్వపడాల్సిన దానికంటే ఆందోళన కలిగించే అంశంగానే చూడాలన్నారు. 'భారత్‌లో ఉపాధి కల్పన -వినియోగదారుల సంక్షేమంపై ఇ-కామర్స్ ప్రభావం' అనే రిపోర్ట్‌ను బుధవారం మంత్రి పీయూష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ రంగం ఉపాధి, వినియోగదారులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరహా సంస్థలు పుట్టుకొస్తుండడాన్ని గొప్ప విజయంగా భావించకూడదని, ఇది ఆందోళన చెందాల్సిన విషయమని అన్నారు. ఇ-కామర్స్ సంస్థల వృద్ధి సామాజిక అంతరాలకు దారి తీయనుందన్నారు. బడా ఇ-కామర్స్ పెట్టుబడి వ్యూహాలపై మంత్రి విమర్శలు చేశారు. పెద్ద సంస్థలు వేల కోట్ల రూపాయలు భారత్‌లో పెట్టుబడిగా పెడుతున్నామని ప్రకటించగానే మనందరం సంతోషంగా ఉత్సవం చేసుకుంటామన్నారు. వాస్తవంగా ఆ పెట్టుబడులు భారత్ కోసం కాదన్నారు.

ఆయా సంస్థలు తమ బ్యాలెన్స్ షీట్‌లోని నష్టాలను భర్తీకి ఆ మొత్తాలను వినియోగిస్తున్నాయని పేర్కొన్నారు. తమపై ఎవరూ న్యాయ పోరాటానికి దిగకుండా పెద్ద పెద్ద లాయర్లకు కోట్లాది రూపాయలు ఈ సంస్థలు వెచ్చిస్తుంటాయని వెల్లడించారు.

# గోల్డ్ ప్రియులకు షాక్..



గత వారం రోజులుగా బంగారం రేట్లలో భారీ మార్పు కనిపిస్తోంది. బాగా తగ్గిన గోల్డ్ రేట్లు యూ టర్న్ తీసుకొని కాస్త పుంజుకున్నాయి. నిన్నటితో పోల్చితే బుధవారం బంగారం రేటులో భారీ మార్పు కనిపించింది. ఒక్కసారిగా బంగారం ధరలు 500 రూపాయల పెరిగాయి. నిన్నటితో పోల్చితే బంగారం ధరలు మరింత ప్రియం అయ్యాయి. మంగళవారం హైదరాబాద్ నగరంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66 వేల 600గా ఉండగా.. బుధవారం (ఆగస్టు 21) 500 రూపాయలు పెరిగి రూ.67 వేల 100లకు చేరింది. గత నెలలో 75 వేల మార్క్ టచ్ చేసిన గోల్డ్ రేటు ఇప్పుడు బాగా తగ్గింది. ఈ ఏడాది బడ్జెట్ తర్వాత ఒక్కసారిగా తగ్గి.. మళ్ళీ పుంజుకున్న గోల్డ్ రేట్లు ఇప్పుడు తిరిగి ఆకర్షిస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.67,250 ఉండగా..24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,350 వద్ద కొనసాగుతోంది. 18 క్యారెట్ల తులం ధర రూ.53,800గా ఉంది.

మరోవైపు వెండి ధరల్లో మార్పులు కనిపిస్తున్నాయి. బంగారం తోపాటే వెండి ధర కూడా పెరిగింది. సిల్వర్ రేట్ ఒక్కసారిగా భారీగా పెరిగింది. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో కిలో వెండి 92 వేలకు లభిస్తోంది. శ్రావణ మాసం పెళ్లిళ్ల సీజన్ కావడంతో ప్రస్తుత రేంజ్ నుంచి బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

# తన ఉనికిని విస్తరించడంలో భాగంగా వరంగల్‌లో కొత్త షోరూమ్‌నుప్రారంభిస్తున్న గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్




వరంగల్, 22 ఆగస్ట్ 2024: గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్, ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమలోఅగ్రగామి, వరంగల్‌లో తన మొట్టమొదటి షోరూమ్‌ను ప్రారంభిస్తుంది. ముఖ్య అతిథి%శశశశ% ఆధ్వర్యంలో ప్రారంభ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వ్యూహాత్మక విస్తరణసంస్థకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, ఎందుకంటే ఇది తెలంగాణలోసుస్థిరమైన మొబిలిటీ పరిష్కారాలను తీసుకువస్తుంది. భవ్య %జుఎ% మోటార్స్ బ్యానర్‌పై నిర్వహిస్తున్న ఈ కొత్త షోరూమ్, వరంగల్‌లోని హంటర్రోడ్డులో ఓరుగల్లు పెట్రోల్ బంక్ ఎదురుగా ఉంది. ఆకట్టుకునే 1200 చదరపు అడుగులవిస్తీర్ణంలో, గోదావరి నుండి అత్యాధునిక ఎలక్ట్రిక్ వాహనాల సమగ్ర అనుభవాన్నివినియోగదారులకు అందించడానికి ఈ ఫెసిలిటీ రూపొందించబడింది. అదనంగా, 800 చదరపు అడుగుల అత్యాధునిక సేవా కేంద్రం గోదావరి %జుఎ% యజమానులకు అమ్మకాలతర్వాత మద్దతును అత్యుత్తమంగా అందిస్తుంది. శ్రీ హైదర్ ఖాన్, %జజుూ%, గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్, వరంగల్‌లో కంపెనీ ప్రారంభం గురించితన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ ఇలా అన్నారు, "చారిత్రాత్మకమైన వరంగల్ నగరానికి మావినూత్న మరియు పర్యావరణ అనుకూల రవాణా పరిష్కారాలను తీసుకురావడం మాకుఆనందంగా ఉంది. ఈ షోరూమ్ భారతదేశం అంతటా స్థిరమైన మొబిలిటీనిఅందుబాటులోకి తీసుకురావడంపట్ల మా నిబద్ధతను సూచిస్తుంది. వరంగల్ ప్రజలు, వారి గొప్ప సాంస్కృతిక వారసత్వం మరియు భవిష్యత్తు దిశగా ఆలోచించే విధానంతో, గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ అందించే భవిష్యత్తు రవాణాను స్వీకరిస్తారని మేమునమ్ముతున్నాము. వరంగల్‌లోని మొదటి గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ షోరూమ్‌గా, భవ్య %జుఎ% మోటార్స్ తనవినియోగదారులకు ప్రత్యేకమైన ప్రతిపాదనను అందిస్తోంది. డీలర్‌షిప్‌లో ఎలక్ట్రిక్వాహనాలపై విస్తృతమైన పరిజ్ఞానం ఉన్న కస్టమర్ సర్వీస్-ఓరియెంటెడ్ సిబ్బంది బృందంఉంది, వీరు వరంగల్‌లోని గోదావరి EV యజమానులు నిపుణుల మార్గదర్శకత్వంమరియు సమర్థవంతమైన మద్దతును పొందేలా చూస్తారు. శ్రీ కుందూరు శ్రీనివాస్ రెడ్డి, యజమాని, భవ్య %జుఎ% మోటార్స్, భాగస్వామ్యంపై తనఆలోచనలను పంచుకుంటూఇలా అన్నారు, "గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ వారి అసాధారణశ్రేణి ఎలక్ట్రిక్ వాహనాలను వరంగల్‌కు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. మాషోరూమ్ మా కస్టమర్‌లకు సాటిలేని అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. మా అనుభవజ్ఞులైన సిబ్బందికి %జుఎ%లపై గల లోతైన అవగాహన మరియు కస్టమర్ సంతృప్తిపట్ల నిబద్ధతతో, మేము వరంగల్ మరియు పరిసర ప్రాంతాలలో ఎలక్ట్రిక్ వాహనాలవిభాగంలో అగ్రగామిగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. షోరూమ్‌లో ఎబ్లూ స్పిన్, ఎబ్లూ థ్రిల్, ఎబ్లూ ఫియో, ఎబ్లూ రోజీ, ఎబ్లు రెయినో మరియుఎబ్లూ రీనో %ణఎ% వంటి మోడళ్లతో సహా గోదావరి నుండి ఆకట్టుకునే ఎలక్ట్రిక్ వాహనాల

# యూట్యూబ్ అకౌంట్ హ్యాకైందా?




యూట్యూబ్‌కు ఉన్న ఆదరణ గురించి చెప్పాల్సిన అవసరం లేదు. ఉచితంగా లభిస్తుండడం, రోజుకు లక్షలాది వీడియోలు అందుబాటులో వస్తుండడమే దీనికి కారణం. దీన్నే ఇప్పుడు సైబర్ నేరగాళ్లు ఆసరాగా చేసుకుంటున్నారు. వీడియోలు క్రియేట్ చేసేవారి ఖాతాలను హ్యాక్ చేస్తూ సమాచారాన్ని తస్కరిస్తున్నారు. ఇది ఈ మధ్య సర్వసాధారణం అయిపోయింది. చాలామంది యూట్యూబ్ క్రియేటర్లు గత్యంతరం లేక మరో ఛానెల్‌ను క్రియేట్ చేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. ఈ సమస్యను గుర్తించిన గూగుల్.. ఏఐ సాయంతో ఓ పరిష్కార మార్గంతో ముందుకొచ్చింది. హ్యాక్ అయిన ఖాతాలను రికవర్ చేసుకునేందుకు వీలుగా కొత్త టూల్‌ను గూగుల్ రూపొందించింది. గూగుల్ అకౌంట్, యూట్యూబ్ ఛానెల్‌కు సంబంధించి పలు ప్రశ్నలు సంధిస్తూ తొలుత లాగిన్‌ను పునరుద్ధరిస్తుంది. అనంతరం హ్యాకర్ ఏమైనా మార్పులు చేసి ఉంటే వాటిని తొలగించి పూర్వస్థితికి తీసుకొస్తుంది. ఈ టూల్ ఏఐ ఆధారిత చాట్ అసిస్టెంట్ రూపంలో యూట్యూబ్ క్రియేటర్లకు అందుబాటులోకి రానుంది. ఖాతా హ్యాక్ అయినట్లు ఈ టూల్ నిర్ధరిస్తే.. గూగుల్ సపోర్ట్‌ను సంప్రదించాల్సిన అవసరం లేకుండానే రికవర్ చేసేందుకు అనుమతి ఇస్తుంది. ప్రొఫైల్ పిక్చర్, యాడ్‌సెన్స్ అకౌంట్‌లో మార్పులు సహా అనధీకృత వీడియోల అప్‌లోడ్ వంటి మార్గాల ద్వారా తొలుత ఖాతా హ్యాకైందో.. లేదో.. నిర్ధరించుకోవాలని గూగుల్ సూచించింది. అదే నిజమైతే యూట్యూబ్ హెల్ప్ సెంటర్ ద్వారా టూల్‌ను ఉపయోగించుకొని అకౌంట్‌ను రికవర్ చేసుకోవచ్చని పేర్కొంది.

# రిలయన్స్-వాల్ట్ డిస్నీ ఒప్పందంపై సీసీఐ ఆందోళన!

ప్రతిపాదిత వయాకామ్ 18-స్టార్ ఇండియా విలీనం వల్ల పోటీపరంగా ఇబ్బందులు తలెత్తొచ్చని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఆమేరకు ఇరు కంపెనీలు సవివరమైన స్పందనలను తెలపాల్సిందిగా సీసీఐ కోరినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన వయాకామ్, వాల్ట్ డిస్నీ కంపెనీకి చెందిన స్టార్ ఇండియాల మధ్య 8.5 బి. డాలర్ల (సుమారు రూ. 70,550 కోట్ల) విలీన ఒప్పందం జరిగిన విషయం వదితమే. ఈ ఒప్పందానికి అనుమతులు ఇవ్వాల్సిందిగా ఈ ఏడాది మే నెలలో కంపెనీలు సీసీఐకి దరఖాస్తు చేయగా.. ఇరు సంస్థల నుంచి అదనపు సమాచారాన్ని, వివరాలను సీసీఐ కోరింది. దీనిపై విస్తృత స్థాయి విచారణ ఎందుకు చేపట్టరాదో తెలపాలంటూ తాజాగా షోకాజ్ నోటీసును సీసీఐ జారీ చేసినట్లు ఆ వర్గాలు చెబుతున్నాయి. క్రికెట్ బ్రాడ్‌కాస్టింగ్ హక్కులతో పాటు కొన్ని వ్యాపార విభాగాల ఏకీకరణ వల్ల ,ఇతర ఛానళ్లపై పోటీపరంగా ప్రభావం పడుతుందన్న ఆందోళనలు సీసీఐకి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రకటనల ధరలు నిర్ణయించే అధికారంతో పాటు, ఈ విపణిలో గుత్తాధిపత్యం చెలాయించేందుకు ఈ విలీనం వల్ల అవకాశం ఉందని సీసీఐ పేర్కొన్నట్లు సదరు వర్గాలు తెలిపాయి. దీనిపై సీసీఐ కానీ, ఆయా సంస్థలు కానీ స్పందించలేదు.